VISALAA. A PHONE No. 376
701455
* * * 8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. 230 A

రెడీ స్టాకులో
"ఆల్విన్స్" స్టీలు ఫర్నిచరు, బట్టలవాషింగ్ మెషిన్లు
"రిఫ్రిజిరేటర్లు"
దొరకునని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
H. O. గవర్నరుపేట, విజయవాడ-2
బ్రాంచీలు: గుంటూరు - భీమవరం.

విశాలాంధ్ర
విజయవాడ | 14-7-1963 • ఆదివారం | సంపుటి 13 సంచిక 109

స్త్రీల అధునాతన అలంకారమునకు వలయు
బెంగుళూరు
బెనారస్
ధర్మవరం
ఆరణి
కంచి
పట్టుచీరలకు
అజంతా సిల్కు స్టోర్సు
గవర్నరుపేట విజయవాడ-2.

నిర్బంధ పొదుపు పథకానికి కార్మికవర్గం పూర్తిగా వ్యతిరేకం

దీన్ని ఉపసంహరించుకోవాలని కార్మిక మహాసభలో శ్రీ ఎస్. ఏ. డాంగే డిమాండ్

సుప్రీమ్‌కోర్టుతీర్పుకు భారత రక్షణ చట్టం

పంపడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ జూలై 13

భారత రక్షణచట్టమూ, దానికి సంబంధించిన నిబంధనలూ రాజ్యాంగానికి అనుగుణంగా వున్నదీ లేనిదీ తేల్చేనిమిత్తం సుప్రీమ్ కోర్టు తీర్పుకు పంపించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారరీత్యా తెలుస్తున్నది.

సుప్రీమ్‌కోర్టు తీర్పు వచ్చినతరువాతనే దానిపై ఏమి చర్య తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించుకోగలదని తెలుస్తోంది.

భారత రక్షణచట్టమూ, దాని నిబంధనలూ రాజ్యాంగరీత్యా చెల్లనేరవంటూ నిన్న అల్లాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి యిచ్చిన తీర్పు గురించి ఉన్నతస్థాయిలో నేడు ప్రభుత్వం చర్చించింది.

హోంవ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ గార్లు అధికార్లతో రెండు గంటలపాటు ఈ సమస్యపై చర్చించినతరువాత ప్రధానమంత్రి నెహ్రూగారిని కలుసుకొని ఈ విషయమై సంప్రతింపులు జరిపారు.

రెండుమూడు హైకోర్టులు ఈ సమస్యపై పరస్పర విరుద్ధమయిన తీర్పులను యిచ్చిన దృష్ట్యా దీనిని సుప్రీమ్‌కోర్టు పరిశీలనకు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సుప్రీం కోర్టు ముందున్న హెబియస్ కార్పస్ పిటీషన్లు అప్పీళ్ళపై త్వరలో నిర్ణయాలు తీసుకొనబడతాయి.

ఈలోపుగా అల్లాబాద్ డివిజన్ బెంచి ఇచ్చిన తీర్పుపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేయబోతోంది. డివిజన్ బెంచి తీర్పుపై హోంమంత్రిత్వశాఖ నలుగురు కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలకై సలహా యిచ్చింది. ఆ నలుగురు అప్పటికే విడుదల చేయబడ్డట్టుగా ఇక్కడకి తెలియవచ్చింది.

ఇతర వ్యాఖ్యానంగల ఇతర కేసులు మరికొన్ని అలహాబాద్ హైకోర్టు పూర్తి బెంచి ముందున్నాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి తెలియజేసిందిగూడా.

భారతరక్షణ చట్టంక్రిందనైతేనేమి, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రిందనైతేనేమి నేడు దేశం మొత్తం మీద నేడు దాదాపు ఆరువందల మంది డిటెన్యూలు నిర్బంధంలో వున్నారు.

ఆంధ్రప్రదేశ్ నాన్ గెజెటెడ్ ఉద్యోగులమహాసభ

విజయవాడలో 14-15 తేదీల్లో

విజయవాడ, జూలై 1

ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల వార్షికమహాసభ ఈ నెల 14 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఇక్కడ మున్సిపల్ హాలులో ప్రారంభమవుతుంది. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు. చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్, ఐ. సి. యస్., మహాసభను ప్రారంభిస్తారు.

15వ తేదీ సాయంత్రం 5 గంటలకు "జాతీయ అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వోద్యోగుల పాత్ర" అనే అంశంపై సింపోజియం జరుగుతుంది. స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. మంత్రులు శ్రీ యం. ఆర్. అప్పారావు, శ్రీ పి.వి. నరసింహారావు, ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ వాసుదేవరావు అంజాడ్, [illegible] కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి ప్రభృతులు పాల్గొంటారు.

నరకకూపంగా తయారయిన అహమ్మదాబాద్

అహమ్మదాబాద్, జూలై 12

అహమ్మదాబాద్ నగరంలో మురికివాడల్లో నివసించే 18 వేల కుటుంబాలలో 99.99 శాతం ఒకే గదిగల భాగాలలో నివసిస్తున్నట్లు నివాసగృహాల సర్వే నివేదిక తెలియజేసింది.

ఇందులో 60 శాతం కుటుంబాల సంఖ్య 4 నుండి 9 వరకు ఉన్నారు.

మురికి వాడలలో ఎంత దుర్భర పరిస్థితులలో వారు జీవిస్తున్నారో ఆ నివేదిక తెలియజేసింది. ఈ పరిస్థితిని నివారించేందుకు తగు ప్రయత్నాలు జరగాలనీ ఈ ప్రమాదస్థాయికి వచ్చిన పరిస్థితిని తొలగించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ఈ నివేదిక విజ్ఞప్తి చేసింది.

నేపాల్లో కమ్యూనిస్టుల అరెస్టు

ఖాట్మండు, జూలై 13

నేపాల్లో ప్రస్తుతం నిషేధంలో వున్న కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేశారని నేడు వార్తలు అందాయి. వీరిలో ఒకరు కేంద్ర రామ్ శ్రేష్ట, ఈయన రైతుసంఘ కార్యదర్శి. నేపాల్ రాజా రద్దు చేసిన పార్లమెంటులో ఈయన సభ్యుడుగా ఉండేవారు. కేశోర్ నరసింహ రాజ్, రామ్ బహదూర్ అలిఖరు అనే మరో ఇద్దరు నాయకులను కూడా అరెస్టు చేశారని, ఒక దినపత్రిక ప్రకటించింది.

నెహ్రూగారు రాజీనామా చేయాలనే వారిపై విమర్శ

పంజాబు రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గ తీర్మానం

జలంధర్, జూలై 12

ప్రధాని నెహ్రూ తన పదవికి రాజీనామా యివ్వాలని పంజాబులోని అభివృద్ధినిరోధక మితవాద ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని పంజాబు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం ఖండించింది.

కాంగ్రెస్ విధానాలు ప్రజాస్వామ్యయుతంగా మారాలనీ, ప్రజాతంత్రేతర మితవాదశక్తులను మంత్రివర్గంనుండి తొలగించాలనీ కార్యవర్గం కోరింది.

రాష్ట్రంలో 7 గురు ప్రభుత్వోద్యోగులపై చర్యలు

అవినీతికి పాల్పడినందుకు

హైదరాబాద్, జూలై 13

ఈ సంవత్సరం మొదటి మూడు మాసములలో ఐదుగురు గెజిటెడ్ ఆఫీసర్లు, యిద్దరు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు అవినీతి నేరంక్రింద శిక్షించబడినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన జారీచేసింది.

మరో గెజిటెడ్ ఉద్యోగులతో పాటు మరో 8 మంది ప్రభుత్వ ఉద్యోగులను అనుమానించి తాత్కాలికంగా ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేసినట్లు కూడా ఆ ప్రకటనలో వుంది.

అవినీతి నేరంక్రింద శిక్షించబడిన గెజిటెడ్ ఉద్యోగులలో ఒక అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, పరిశ్రమలశాఖకు చెందిన ఒక అసిస్టెంట్ డైరెక్టర్, ఒక ప్రాంతీయ ట్రాన్స్‌పోర్టు అధికారి, ఒక హెడ్ డివిజనల్ ఇంజనీరు, ఒక హెడ్ అసిస్టెంటు ఇంజనీరు ఉన్నారు.

అనుమానంతో ఉద్యోగాలనుండి తాత్కాలికంగా బర్తరఫ్ చేసిన వారిలో ఇద్దరు తాసిల్దార్లు, ఒక అసిస్టెంటు ఇంజనీరు ఉన్నారు.

తిరువనంతపురంలోని ఒక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అవినీతికి పాల్పడినందుకు జిల్లా స్పెషల్ జడ్జి ఆయనకు మూడు సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నంచేసే చర్య

ఉత్తరప్రదేశ్‌లో జిల్లా పరిషత్ అధ్యక్షుల నియామకంపై హైకోర్టులో శ్రీ ఛటర్జీ వాదం

అలహాబాద్, జూలై 12

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జిల్లా పరిషత్ అధ్యక్షులను నియమించటం "రాజ్యాంగ విరుద్ధమైనది", "ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడం" అని శ్రీ ఎన్. సి. ఛటర్జీ అలహాబాద్ హైకోర్టులో వాదిస్తూ అన్నారు.

జూన్ 25న ఎన్నికలు జరగవలసి వుండగా జరగకుండా జిల్లా పరిషత్ అధ్యక్షులను నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు చెల్లదంటూ హైకోర్టులో వేసిన రిట్ పిటీషన్ తరఫున శ్రీ ఛటర్జీ వాదించారు.

జిల్లా పరిషత్ చట్టాన్ని, శ్రీ ఛటర్జీ ఉదాహరిస్తూ ప్రభుత్వ అధికారాలను వికేంద్రీకరణ చేయటమే దాని ప్రధానసూత్రం, నియంతృత్వ కేంద్రీకరణ కాదని వాదించారు.

ఎన్నికయిన ప్రతినిధుల [illegible] ఛటర్జీ అన్నారు. పరిషత్ చట్టం ప్రకారం పరిషత్ సభ్యులు రహస్య ఓటింగ్ ద్వారా అధ్యక్షులను ఎన్నుకోవాలి. కాని రాష్ట్ర ప్రభుత్వం అధ్యక్షులను నియమించటం ద్వారా అధికారాన్ని దుర్వినియోగం చేసింది. ప్రభుత్వం నియమించిన వ్యక్తులకు ఒక్కరికీ కూడా పదవి నిర్వహించే అధికారం లేదు, అని శ్రీ ఛటర్జీ వాదించారు.

మన దేశంలో అమెరికా రాయబారిగా పనిచేసిన గాల్‌బ్రెయిత్ ఈ రోజు కొలంబో చేరారు.



పరిస్థితి అదుపులో ఉంది" (వైస్ఆఫ్ ఇండియా సౌజన్యంతో)

ప్రతిష్టంభన తొలగింపుకు ఎనిమిది రాజ్యాల సమావేశం

ప్రధానికి డాంగే వివరణ

న్యూఢిల్లీ జూలై 13

భారత చైనా సరిహద్దు వివాదంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకుగాను భారత - చైనాలతోసహా ఆరు కొలంబో రాజ్యాల సమావేశాన్ని జరపాలన్న ప్రతిపాదనను గురించి నేడు కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఎ. డాంగే ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చించారు.

ప్రతిష్టంభనను తొలగించేందుకు ఎనిమిది రాజ్యాల సమావేశాన్ని జరపాలన్న సూచన మొదట కొంతమంది కాంగ్రెసువారి నుండీ, ఆ తరువాత సింహళంలోని కొంతమంది మిత్రులనుండి వచ్చిందని శ్రీ డాంగే చెప్పారు. ఈ సూచనను ఇటీవల ఇక్కడ జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం బలపరచింది.

ఈ సూచనపై ఏమి చర్య తీసుకోవాలో నిర్ణయించవలసింది శ్రీ నెహ్రూగారేనని శ్రీ డాంగే అన్నారు.

జనరల్ చౌదరి అమెరికా పయనం

న్యూఢిల్లీ, జూలై 12

అమెరికాలో 14 రోజులపాటు పర్యటించడానికి భారత సైన్యాధిపతి జనరల్ జె. ఎన్. చౌదరి నేడు ఢిల్లీనుండి బయలుదేరారు.

విమానాశ్రయంలో ఆయనకు లెఫ్టినెంట్ జనరల్ ఎం. ఎన్. బాత్రా, లెఫ్టినెంట్ జనరల్ మోతీ సాగర్, మేజర్ జనరల్ భగవతి ప్రభృతులు వీడ్కోలు ఇచ్చారు.

అమెరికన్ సైనికాధికారుల ఆహ్వానంపై జనరల్ చౌదరి ఆ యుద్ధశాలలను, సైనిక వ్యూహాల్ని పరిశీలించేందుకు వెళుతున్నారు.

అమెరికానుండి ఈ ప్రతినిధివర్గం కెనడాకూడా వెళుతుంది.

భారత-సోవియట్ మైత్రీ సంబంధాలు

ఇంజనీర్ గౌరవార్థం ఇచ్చిన విందులో టోస్టు

మాస్కో, జూలై 12

సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న భారత వైమానికదళాధికారులు ఎయిర్ మార్షల్ ఇంజనీర్ గౌరవార్థం సోవియట్ వైమానికదళాధిపతి మార్షల్ వెర్షినిన్ ఇచ్చిన విందు సందర్భంలో భారత - సోవియట్ మైత్రీ సంబంధాలు వర్ధిల్లాలని టోస్టు ఇచ్చారు.

ఆయన పర్యటన ఫలప్రదమగునని భారత రాయబారి కార్యాలయ వర్గాల వారు తెలియజేశారు.

సోవియట్ వైమానిక శిక్షణా కేంద్రాలను, రక్షణ పరిశ్రమలను ఎయిర్ మార్షల్ ఇంజనీర్ చూస్తారు.

సోవియట్ యూనియన్ నుండి రక్షణ పరిశ్రమలకు [illegible] ఇక్కడ భారత ప్రతినిధివర్గం ఒకటి రానున్నది.

పంచదార ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి

న్యూఢిల్లీ, జూలై 12

ఈ సంవత్సరంలో 33 మిలియన్ టన్నుల పంచదార ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి అవసరమయిన సకల చర్యలను తీసుకోవడానికి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ నిర్ణయించింది.

ఇందుకు వీలుగా అదే సీజన్‌లో ఫ్యాక్టరీ పనికాలాన్ని పెంచడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది. అంటే మామూలుగా పని సంవత్సరంకంటే చాలా ముందుగానే ప్రారంభించి కొంతకాలంపాటు ఎక్కువ కాలం ఫ్యాక్టరీలను నడిపించడానికి నిర్ణయించింది.

మహావిజ్ఞాపనోద్యమంలో బొంబాయి ఆంధ్రుల చొరవ

బొంబాయి, జూలై 13

బొంబాయిలో పనిచేస్తున్న తెలుగు నాయకులు మహారాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చిన్న నరసయ్య, పన్నం వెంకట నరసయ్య, [illegible] గారలు మహావిజ్ఞాపనపత్రంపై ఒక్క పూటలో 2 వేల సంతకాలు చేయించారు. [illegible] బొంబాయిలోని తెలుగువాళ్ళ ప్రాంతంలోని కార్మికులు.

తిరుపతి దేవస్థానం మే నెల ఆదాయం రూ 13 లక్షలు

తిరుపతి, జూలై 13

1963 మే నెలలో తిరుపతి దేవస్థానానికి వచ్చిన ఆదాయం 13 లక్షల 29 వేల 681 రూపాయల 93 నయా పైసలని దేవస్థానం అధికారులు ఇక్కడ తెలియచెప్పారు.

మలేషియా సమాఖ్య ఏర్పాటుపై మలయా ప్రధాని టుంకూ వాగ్దానభంగం చేశారని ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్ణో ప్రకటన తమకు ఆశ్చర్యం కలిగించిందని లండన్‌లో [illegible] ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఎగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలి

ఎ. ఐ. టి. యు. సి. డిమాండ్‌కు హింద్ మజ్దూర్ సభ సమర్థన; ఐ. యన్. టి. యు. సి. వ్యతిరేకత

న్యూఢిల్లీ, జూలై 13

నిర్బంధ పొదుపు పథకాన్ని కార్మికవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని కనుక దానిని ఉపసంహరించుకోవాలనీ, భారత కార్మిక మహాసభలో మాట్లాడుతూ ఎ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ ఏ డాంగే, హిందూమజ్దూర్‌సభ నాయకుడు మనోహర కొత్వాల్ నేడు డిమాండ్ చేశారు.

శ్రీ డాంగే మాట్లాడుతూ, "పథకం ద్వారా కార్మికవర్గాన్ని నిర్బంధించదలచుకుంటే దానికి ఎలా సమాధానం చెప్పాలో కార్మికవర్గానికి తెలుసు" అన్నారు.

భారత కార్మిక మహాసభ మధ్యాహ్నం సమావేశంలో ఎ ఐ టి యు సి హింద్ మజ్దూర్ సభ ప్రతినిధులు మాట్లాడుతూ నిర్బంధ పొదుపు పథకాన్ని గట్టిగా వ్యతిరేకించారు.

హింద్ మజ్దూర్ సభ ప్రతినిధి మాట్లాడుతూ నిర్బంధ పొదుపు పథకానికి వ్యతిరేకంగా తాము సమ్మెలు చేయబోమని చెప్పారు.

ఐ. యన్. టి. యు. సి. నాయకుడు మాత్రం ఈ పథకాన్ని బలపర్చారు. చైనా ప్రమాదం ఇంకా అలానే ఉండగా, ఈ పథకాన్ని వ్యతిరేకించేవారు దేశానికి హాని చేస్తున్నారని ఆరోపించారు.

ఈక్వెడార్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

గ్వయాక్విల్ జూలై 13

ఈక్వెడార్‌లో తిరుగుబాటు చేసి అధికారాన్ని హస్తగతం చేసుకున్న సైనిక అధికారవర్గం ఈదేశ కమ్యూనిస్టు పార్టీని నిషేధించి కొత్త రాజ్యాంగం రూపొందించేందుకు, కొత్త అధ్యక్షుని ఎన్నుకొనేందుకు రాజ్యాంగ పరిషత్తును సమావేశపరుస్తామని ఈ అధికారవర్గం ప్రకటించింది.

అరెస్టులు

తిరుగుబాటు నాయకులు క్విటోలో ఇంతవరకు ఇన్నూరు రాజకీయ కార్యకర్తలను అరెస్టు చేసింది. వీరిలో ఎక్కువమంది కమ్యూనిస్టులు. కమ్యూనిస్టు పత్రిక 'బాంబుదామా' అధిపతి అయిన పెడ్రో సార్డి కూడా వారిలో ఒకరు.

హాస్యలోకం

[illegible] ఊదిచూడగానే ప్రతివాడూ "మీ అబ్బాయి సంగీతం నేర్చుకుంటున్నాడా?" అని అడిగేవాడే. ఈ రోజుల్లో ప్రతి వక్తా విస్తుపోయేవాడే.

హైదరాబాదులో రిపబ్లికన్ ఫోర్జింగ్ కంపెనీ ఫ్యాక్టరీకి మొరార్జీచే శంకుస్థాపన

హైదరాబాద్, జూలై 13

మోటారుకార్ల విడిభాగాలు తయారుచేసే రిపబ్లికన్ ఫోర్జి కంపెనీ నిర్మాణానికి కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీదేశాయి నేడిక్కడ శంకుస్థాపన జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రదేశంలోని పారిశ్రామిక వేత్తలు, పత్రికల నిర్మాణానికి [illegible] ఉపయోగించుకుంటున్నారు, నిర్మాణం విషయంలో [illegible] చేస్తున్నా

(మిగతా 7వ పేజీలో)

STUDIO Roopkala
ఆలుమగల మధ్య యింత అగాధం వున్నప్పుడు అనురాగానికి అర్థం, అనురాగానికి ఆధారమేమిటి?
....గుమ్మడి
అనురూపావారి
అనురాగం
దర్శకత్వం రామినీడు
నిర్మాతలు టి.హనుమంతరావు డి.సూర్యనారాయణ

మన రాజకీయాలు

హైకోర్టు తీర్పును పాటించి డిటెన్యూల్ని విడుదలచేయాలి

ఇండియా రక్షణ చట్టము, దాని నిబంధనలు భారత రాజ్యాంగంలోని 21, 22, 14 సెక్షనల విరుద్ధమనీ, భారత రాజ్యాంగం పొందుపరుస్తున్న ప్రధాన హక్కులకు భంగకరంగా వుందనీ అలహాబాద్ హైకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వం [illegible] డిటెయిన్ చేయబడిన ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టులు నలుగురు చేసిన అప్పీలును అంగీకరించి, వారిని విడుదల చేస్తూ తీర్పు యిచ్చిన సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తులు, పైవిధంగా రక్షణ చట్ట నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించారు.

న్యాయమూర్తులు తమ తీర్పులో మరొక సంగతిని కూడ నిరూపించారు. 1950 డిఫెన్సు చట్టంలో వున్న జాగ్రత్తలు సైతం డిఫెన్సు చట్టంలో లేవనీ, అందుచేత ఎగ్జిక్యూటివ్ చిత్తం వచ్చినట్లు ప్రవర్తించడానికి అవకాశ మేర్పడటమే గాక డిటెన్యూలకు డిఫెన్సు చట్టంలోని రక్షణ కూడ లేకుండాపోతున్నాయని విమర్శించారు.

డిటెన్యూల విడుదల

హైకోర్టు న్యాయమూర్తుల తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితులను గురించి హోంశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి న్యాయశాఖమంత్రి శ్రీ సేన్ చర్చించారనీ, ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో సంప్రదించారనీ, సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కోరబోతున్నారనీ వార్తలు వచ్చాయి. ఎంతవరకు నిజమో తెలియదు. కేవ న్యాయమూర్తుల విమర్శనలను దృష్టిలో వుంచుకొని మరొక అప్పీలును జారీచేయ దానికి ప్రభుత్వం పూనుకోవటం క్షేమం కాదు.

కాని వాస్తవం ఏమంటే ఇండియా డిఫెన్సు చట్టం జారీచేసిన నాటికి వున్న పరిస్థితులు నేడు లేవు. చైనా దురాక్రమణ ప్రమాదం తెచ్చిన యుద్ధ పరిస్థితులు ఎన్నడో తొలగిపోయాయి. [illegible] శత్రువుల దురాక్రమణలతో పోరాటమాడేందుకు గుత్త వ్యాపారులు [illegible] జారీచేయడానికి అవకాశమిచ్చిన ప్రభుత్వమే మరొకంగా ఆ చట్టాన్ని అంగీకరించింది. అంతే కాదు. [illegible] లోనూ అన్ని రాష్ట్రాలలోనూ అధికార పదవులకోసం జరుగుతున్న తగాదాలు కూడా చూస్తే మరొక విధంగా దేశానికి నిజంగా ప్రమాదముంటే, కాంగ్రెసుపార్టీ, ఎన్నికల్లో ఇంతటి ఘర్షణ జరుగుతుందా? కాంగ్రెసు మంత్రులు కొందరిని పదవీచ్యుతులను చేయడానికి మరి కొందరు కాంగ్రెసు వారే బజారు కెక్కుతారా?

వీటన్నిటివల్లా పరిస్థితులు మారిపోయాయని, ఎమర్జెన్సీ పరిస్థితులు ఇటీవల అంతగా లేదని ఋజువవుతోంది. అందుచేత ఇండియా డిఫెన్సు చట్టాన్ని అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలి, డిటెన్యూలందరిని వెంటనే విడుదల చేయాలి. అంతే గాని మరో ఆర్డినెన్సును జారీచేయడం ఏవిధంగానూ సమర్థనీయం కాదు.

ముత్తమాసి పీట :

కేరళ ముఖ్యమంత్రిపై రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు చేసిన ఆరోపణలను దర్యాప్తు చేయకుండా బుట్టదాఖలు చేయాలనే ప్రయత్నం జరుగుతూందని తెలుస్తోంది. కేరళమంత్రులపై ఆరోపణలు మొదట మొదటి కమ్యూనిస్టు పార్టీనుంచి వచ్చాయి, కాబట్టి వాటిని పరిశీలించ నవసరంలేదని హోంశాఖా మంత్రి శాస్త్రి భావించుతున్నారట. [illegible] జరిపి ఆరోపణలు నిజమైతే, కాంగ్రెసు పార్టీకి అప్రతిష్ట కలుగుతుందని, ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వాలనే వస్తుందని, కమ్యూనిస్టులకు లాభం కలుగుతుందనీ భావించుతున్నారట.

లంచగొండితనం అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఈ విధంగా పార్టీ ప్రయోజనాల దృష్టితో ఆలోచించడమే పెద్ద పొరపాటు. ఆరోపణలు నిజమైతే కాంగ్రెసు పార్టీకి అప్రతిష్ట వస్తుందనీ, కమ్యూనిస్టులకు లాభం కలుగుతుందనీ ఆలోచించడం రెండవ పొరపాటు. ఆరోపణలను తొక్కిపెట్టినా కాంగ్రెస్ నాయకత్వం అప్రతిష్ట పాలౌతుంది.

ఈ విషయాన్ని కేరళ రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ స్టీఫెన్ సైతం అంగీకరించారు. రాష్ట్ర కాంగ్రెసు [illegible] శంకర్ మంత్రివర్గంపై నిర్దిష్టమైన ఆరోపణలను కమ్యూనిస్టు పార్టీ చేసిందన్నారు. అందుచేత కాంగ్రెసు మంత్రులు [illegible] నిష్కళంకులైనదని నిరూపించుకోవాలంటే దర్యాప్తు జరపాలని రాష్ట్ర కాంగ్రెసు కోరిందంటున్నారు. గతంలో ఇలాంటి ఆరోపణలను బాధిత దేశమంతటా కేరళ కాంగ్రెసు ఎంతో మూల్యాన్ని చెల్లించవలసి వచ్చిందనీ, దర్యాప్తు చేయకపోతే కమ్యూనిస్టులు వినియోగించుకుంటారని గగ్గోలు పెట్టారు.

ఏమాత్రం నిజాయితీవున్నా హోం శాఖమంత్రి కేరళ మంత్రివర్గంపై ఆరోపణలపై బహిరంగ విచారణ జరిపించాలి. మాజీ మంత్రి మాలవీయాపై గుత్త పత్రికలు దుమారం లేవదీసినప్పుడు రాజీనామా యివ్వమని శాస్త్రికి సలహా యిచ్చారని వింటున్నాం. గుత్త పత్రికలనుండి గాక కమ్యూనిస్టులనుండి ఆరోపణలు వచ్చాయి కాబట్టి విచారణను నిరాకరించుతున్నారా?

ఎవరైనప్పటికీ "ముత్తమాసి పీట వేసే పద్ధతి" క్షంతవ్యం కాదు. ప్రభుత్వాధికార పదవుల్లో వున్నవారు ప్రజలందరికీ బాధ్యులు. మంత్రులపై అవినీతి, లంచగొండితనం ఆరోపణలు వచ్చినపుడు తమ పార్టీకి అప్రతిష్ట వస్తుందని ఆరోపణలను బుట్టదాఖలు చేయరాదు. నిష్పక్షికంగా విచారణ జరిపించాలి. పోలీసుశాఖ మంత్రియే ఆరోపణలను తొక్కిపెడితే కంచె చేను మేసినట్లవుతుంది.

ప్రజా సమీకరణ

ప్రజా సామాన్యంపై విధించబడిన కొత్త పన్నుల భారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు క్రమంగా కదులుతున్నారు. ప్రజావాణి నలుదిక్కులనుంచి వినిపించుకొంది.

మహారాష్ట్ర రైతు - కార్మిక పార్టీ సమావేశమై అదనపుపన్నులను నిర్బంధ పొదుపు పథకాన్ని నిరసించుతూ తీర్మానించింది. ఇతర ప్రతిపక్షాలతో కలిసి, పన్నుల భారానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పాల్గొనాలని తీర్మానించింది.

సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన నడిచే హింద్ మజ్దూర్ సభ హైదరాబాదులో సమావేశమై అదనపుపన్నుల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలని తీర్మానించింది.

బొంబాయిలోని కార్మికులు కొత్త నిర్బంధ పొదుపు, అదనపు పన్నులను వ్యతిరేకించుతూ తీర్మానించారు. అసమ్మతి ఉద్యమంలో పాల్గొనాలని నిర్ణయించారు.

మధ్యప్రదేశ్ లో జరిగిన రాష్ట్ర పంచాయితీ అధ్యక్షుల సమావేశం అదనపు పన్నుల భారాన్ని ఖండించుతూ తీర్మానించింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రులు ప్రభుత్వాధికారులు ఈ తీర్మానం రాకుండా చేయాలని నానా అవస్థలు పడ్డారు. కనీసం వాయిదా వేసి తమ ముఖం తప్పించాలని తాపత్రయపడ్డారు. కాని వారి ఆటలు సాగలేదు. [illegible], వారి యెదుటనే 707 ఓటులతో పంచాయితీ అధ్యక్షులు తీర్మానించారు. కేవలం మూడు ఓట్లు మాత్రం వ్యతిరేకంగా వచ్చాయి.

ఈ సమావేశంలో పాల్గొన్న పంచాయితీ అధ్యక్షులలో అత్యధిక సంఖ్యాకులు కాంగ్రెసువారే అయినందున ఈ తీర్మానానికి ప్రత్యేక ప్రాముఖ్యత వుంది. కేవలం ప్రతిపక్షాలవారే అదనపు పన్నులను వ్యతిరేకించుతున్నారనే ప్రభుత్వ వాదన ఎంత నిరాధారమైనదో నిరూపించుతుంది. "పాలు తాగుతున్న పిల్లి [illegible]" కాంగ్రెసు మంత్రులు ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలి. [illegible] అదనపు పన్నుల [illegible] భారం [illegible] ప్రజలు అసమ్మతి ప్రదర్శనలు చేయక తప్పనిసరౌతుంది.

నిర్బంధ విధానం

నాగపూర్ లో మొరార్జీ విధించిన కంట్రోలు విధానం ఫలితంగా నిరుద్యోగులైన స్వర్ణకారులు 250 మంది స్త్రీలు, పిల్లలతో సహా అసమ్మతి ప్రదర్శనం చేశారు. శాసనసభ ముందు సత్యాగ్రహం చేశారు. శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్నవారిపై పోలీసులు లాఠీచార్జి చేశారనీ 25 మంది గాయపడ్డారనీ వార్తలు వచ్చాయి.

బొంబాయి సమీపంలో [illegible] కార్మికుల పూరేగింపుపై పోలీసులు కాల్పులు జరుపగా ముగ్గురు గాయపడ్డారు. ప్రజానీకాన్ని సంతృప్తిపరచలేక పోలీసులను ప్రయోగించడానికి ప్రభుత్వం పూనుకుంటోంది.

త్రైపాక్షిక పారిశ్రామిక శాంతి తీర్మానానికి కట్టుబడి కార్మికులు ఉత్పత్తి పెంచారు. కేంద్ర కార్మికమంత్రి నందాయే అంగీకరించారు. గత ఎనిమిది నెలల్లో సమ్మెలు అతి తక్కువగా [illegible]. కాని యజమానులు తమ బాధ్యతను [illegible]. "కార్మికులను పనినుంచి తొలగించడం, మధ్యవర్తి పరిష్కారానికి అంగీకరించకపోవడం" మొదలైన ఉల్లంఘనలు జరిగాయని ప్రభుత్వ నివేదిక తెలుపుతోంది. ప్రభుత్వరంగంలో కూడా అధికారులు త్రైపాక్షిక తీర్మానాన్ని అమలు జరపటంలో విఫలమయ్యారు.

భారతదేశం అంతటికీ ఒక [illegible] మాత్రమే చట్టాన్ని కార్మికులహక్కుల రక్షణకు ఎదిరించటం జరిగింది.

పంజాబులో చెక్ బోర్డు నిర్ణయాన్ని భివానీ జౌళి మిల్లు యజమానులు అమలు జరపకుండా తిరస్కరించారు. రాష్ట్రప్రభుత్వం ఇండియా డిఫెన్సు చట్టంక్రింద వేతనాలబోర్డు సలహా ననుసరించి రూ. 8 వేతన పెంపుదలను అమలు జరిపింది. [illegible] త్రైపాక్షిక సమావేశ నిర్ణయాన్ని ఉల్లంఘించిన యజమానులపై చర్య తీసుకోలేదు కాని అన్యాయాన్ని ఎదిరించడానికి పూనుకున్న కార్మికులపై మాత్రం అనేకచోట్ల పోలీసులను ప్రయోగించింది.

వేతనాల సమ్మె

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నిర్ణయానుసారంగా నిర్బంధ పొదుపును వ్యతిరేకంగా కార్మికుల అసమ్మతి ప్రారంభమయింది. హౌరా జౌళిమిల్లు కార్మికులు 800 మంది తమ వేతనంలో నిర్బంధ పొదుపు పేరిట కోత పెట్టడాన్ని వ్యతిరేకించుతూ ఒకరోజు వేతనం తీసుకోకుండా తద్వారా అసమ్మతి తెలిపారు.

బొంబాయిలోని రెండున్నర లక్షల జౌళి కార్మికుల్లో నూటికి 75 మంది జూలై 10 తేదీన వేతనాలను నిరాకరించారు. ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు [illegible] యిలా జరిగింది. ఐతే ఈ విషయాన్ని సరిగా ప్రకటించకుండా కొన్ని పత్రికలు లేనిపోని ప్రచారంలో ప్రభుత్వము మరికొందరు వేతనం తీసుకున్నారనీ, [illegible] తమ వాటా తీసుకోనున్నారనీ వక్రంగా చిత్రించుతున్నాయి.

అసమ్మతిగా వేతనాల నిరాకరణ ఒకరోజు జరపాలని మాత్రమే ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నిర్ణయించింది. అందుచేత సమ్మె విఫలమయినట్లుగా చిత్రించడం సరికాదు.

కేరళ విద్యార్థుల విజయం

బస్సుఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా కేరళలో కమ్యూనిస్టుపార్టీ సత్యాగ్రహం ప్రారంభించింది. కేరళ విద్యార్థులు హర్తాళ్ [illegible] పాల్గొన్నారు. కొన్ని రోజులు బస్సులు ఆగక విద్యార్థులనుండి మాత్రం పాత రేటునే వసూలు చేస్తామని అంగీకరించి యజమానులు రాజీ చేసుకున్నారు. ప్రథమ విజయాన్ని సాధించినందుకు కేరళ విద్యార్థులకు అభినందనలు.

కేరళలో ప్రజా సోషలిస్టు పార్టీ, ముస్లిం లీగులుకూడా బస్సురేట్ల పెంపుదలను వ్యతిరేకించుతూ తీర్మానించాయి. 21వ తేదీన అన్ని ప్రతిపక్షాలు కలిసి ఉమ్మడిగా అసమ్మతి ప్రదర్శన చేయాలని నిర్ణయించాయి. విశాల ప్రజా సమీకరణను గౌరవించి కేరళ మంత్రివర్గం బస్సు రేట్ల పెంపుదలను వదలుకోవటం [illegible].

మనో విజ్ఞాపన

జనసామాన్యంపైన వేసిన అదనపు పన్నుల భారాన్ని తొలగించాలనీ, బ్యాంకులను, విదేశీ వాణిజ్యాన్ని జాతీయం చేయాలనీ కోరుతూ పార్లమెంటుకు మహా విజ్ఞాపనపత్రం అందజేసే ఉద్యమం ప్రారంభమయింది. [illegible] విజ్ఞాపనపత్రంపై సంతకాలు ప్రజానీకంలో కార్యకర్తలు సేకరించుతున్నారు.

విజయవాడలో గత ఆదివారం ఈ ఉద్యమం ప్రారంభమయింది. [illegible] ప్రజలనుండి సంతకాలు సేకరించారు. [illegible] ప్రజలతోపాటు వివిధ రాజకీయ పార్టీల [illegible] సంతకాలు చేస్తున్నారు. [illegible]

ఆంధ్రప్రదేశ్ అంతటా వలయాలుగా కార్మిక, రైతు, ఉద్యమాల కార్యకర్తలు, కమ్యూనిస్టు [illegible] మనో విజ్ఞాపన పత్రంపై సంతకాలు సేకరించుతున్నారు. ఈ ఉద్యమాన్ని జయప్రదం చేసేందుకు ప్రజాస్వామ్యవాదులంతా సహకరించి కృషిచేయగలరని ఆశించుతున్నాం.

"సిద్ధాంత విభేదాల పరిస్థితి చాల ప్రమాదకరం"

చైనా-రష్యా చర్చలపై 'పీపుల్స్ డెయిలీ' సంపాదకీయం

పెకింగ్, జూలై 13

సోవియట్ తో సిద్ధాంత విభేదాలకు సంబంధించిన విషయాలు "మేము ఆశించినదానికి విరుద్ధంగా" పరిణమించాయని "చాల విచారంతో" చెప్పవలసివున్నదని, చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" నేడు తన సంపాదకీయంలో రాసింది. "ప్రస్తుత పరిస్థితి చాలాతీవ్రమయినద"ని అన్నది.

"సోవియట్ ప్రజల్లో చైనా కమ్యూనిస్టుపార్టీపట్ల వ్యతిరేకతను" సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఇప్పటికీ రెచ్చగొడుతూనే వున్నదని "పీపుల్స్ డెయిలీ" రాసింది.

"నవచైనా వార్తా సంస్థ" ఉదహరించిన ఈ సంపాదకీయంలో ఇలా వుంది:

"ప్రస్తుత చైనా - సోవియట్ చర్చలు ప్రారంభమయినప్పటికీ "సోవియట్ పార్టీ చైనాపార్టీపై బహిరంగ విమర్శలను మానలేదు."

"ప్రస్తుత పరిస్థితి చాల తీవ్రమైనదని దాపరికం లేకుండా చెప్పవలసి వుంది.

"చైనా, సోవియట్ పార్టీల మధ్య, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, ముఖ్యమైన సిద్ధాంత విభేదాలున్నాయి.

"ఇవి తీవ్రతర, భావంగల విభేదాలు."

మాస్కో చర్చలలో పాల్గొంటున్న చైనా ప్రతినిధివర్గం "అత్యంతమైన ఓర్పును కనబరుస్తూ, సత్ఫలితాలను సాధించేందుకు అత్యంత [illegible] ప్రయత్నిస్తున్న"దని ఆ సంపాదకీయంలో రాశారు.

రెండు దేశాల పార్టీల మధ్య చర్చలు జరుగుతుండగా జూలై 14వ తేదీన చైనాపార్టీ పంపిన లేఖకు సోవియట్ పార్టీ ప్రచురించకపోవడం విచారకరమని, 'పీపుల్స్ డెయిలీ' పేర్కొన్నది.

"చైనా-సోవియట్ [illegible] పరిగణిస్తున్నాము. చైనా ఉద్యోగులను ఉపసంహరించుకోవలసిందని సోవియట్ ప్రభుత్వం కోరిన అక్రమమైన కోర్కె [illegible] సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ చేసిన అసమర్థనీయమైన ఆరోపణలకు జవాబు చెప్పకుండా గాని, మేము మౌనం వహించలేము" అని "పీపుల్స్ డెయిలీ" తన సంపాదకీయంలో రాసింది.

"సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సాగిస్తున్న [illegible] ప్రచారాన్ని బట్టి చూస్తే, సోవియట్ పార్టీ కేంద్ర కమిటీ చైనా - సోవియట్ సంబంధాలను [illegible] పూర్తిగా సమర్థనీయం కాదు," అని "పీపుల్స్ డెయిలీ" రాసింది.

మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలను అనుసరించుతూ, ఒకరి అభిప్రాయాలనొకరు [illegible] 'పీపుల్స్ డెయిలీ' రాసింది.

"ఈ విభేదాలు [illegible] పరిష్కారం కాకపోతే, [illegible] ఈ పత్రిక తన సంపాదకీయంలో రాసింది.

మాస్కో చర్చలు విఫలం కావాలని అమెరికా సామ్రాజ్యవాదులూ, వారి అనుచరులు [illegible] "అమెరికా సామ్రాజ్యవాదులు, వారి అనుచరుల [illegible] ప్రమాదం" ఉంటుంది అన్నది.

"మాస్కో చర్చలు [illegible] ప్రపంచ ప్రజలందరి [illegible] సోవియట్ పార్టీ కామ్రేడ్స్ కు మరో సారి మేము హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము" అని "పీపుల్స్ డెయిలీ" రాసింది.

గుంటూరులో అరెస్టులు

గుంటూరు, జూలై 12

నిన్నటిరోజున పాత గుంటూరులో పోలీసులు ముగ్గురు [illegible] సందర్భంలో అరెస్టు చేసిన తొమ్మండుగురు వ్యక్తులను [illegible] జామీనుపై విడుదల చేశారు. [illegible] స్థలాన్ని [illegible] పోలీసులు కాపలా వేస్తున్నారు.

ఈనెల 4వ తేదీన [illegible] గత సంవత్సరంలో [illegible] పోలీసులు [illegible] అరెస్టు చేశారు. (వి. వి)

విశాఖ రిక్రూటింగ్ ఆఫీసరు పర్యటన

విశాఖపట్నం, జూలై 18

విశాఖపట్నం రిక్రూటింగ్ ఆఫీసరు యీ దిగువ తెల్పిన విధంగా పర్యటిస్తారు. ఆ యా స్థలాల మున్సిపల్ లేక పి. డబ్ల్యు. డి గెస్టుహౌసులో ఆయన అభ్యర్థులను చూస్తారు.

జూలై 17, 18 — రాజమండ్రి
22, 23 — ఏలూరు
24, 25 — తాడేపల్లిగూడెం
(వి. వి)

రేవు కార్మికుల వేతన వ్యత్యాసాలు

మధ్యవర్తి తీర్పుకు నివేదన

న్యూఢిల్లీ, జూలై 12

రేవు కార్మికుల వేతనాల నిర్ణయ సమస్యపై [illegible] కమిటీ చేసిన సిఫారసులలో వ్యత్యాసాలున్న అంశాలను అన్నింటిని మధ్యవర్తి తీర్పుకు పంపడానికి అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య, కేంద్ర ప్రభుత్వ నౌకాయానశాఖా మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ల మధ్య రెండు రోజులుగా జరుగుతున్న సమావేశంలో నిర్ణయించారు.

ఈ విషయమై సోమవారం అధికార ప్రకటన జరిగింది.

ప్రతి అంశం విషయంలోనూ వ్యత్యాసం ఉన్నదీ లేనిదీ పరిశీలించి ఉన్నట్లయితే అందుకు [illegible] నిర్ణయించాల్సిన బాధ్యత మధ్యవర్తికే వదిలిపెట్టబడుతుందని ఈ ప్రకటన పేర్కొన్నది.

[illegible] కమిటీ 1961 లో రేవు కార్మికుల వేతనాలను నిర్ణయించింది.

రేవు కార్మికుల సమాఖ్య, మంత్రి శ్రీ రాజ్ బహదూర్ మధ్య జరిగిన చర్చల పర్యవసానం 'ఫలప్రదం' అని సమాఖ్య ప్రతినిధి ఒకరు వర్ణించారు.

జాయింట్ స్టాక్ కంపెనీలు

బొంబాయి, జూలై 13

1960 సంవత్సరంతో పోలిస్తే, [illegible] 1961 లో భారత జాయింట్ స్టాక్ కంపెనీల [illegible] తగ్గిందని రిజర్వుబ్యాంకు ప్రచురణలో ప్రకటించారు. ఇవి అన్నిరంగాలలోను ప్రతిబింబించినవి. ఉత్పత్తి రంగాలలోను, అమ్మకాలలోను, లాభాలలోను, పెట్టుబడుల సమకూర్పుడంలోనూ ఈ పెరుగుదల కనిపిస్తుంది.

లాభాల పంపిణీ 8.5 శాతం పెరిగింది దీనిలో కొంతభాగం చెల్లింపు అయిన పెట్టుబడి పెరగడంవల్ల సంభవించింది.

లేఖలు

యస్. సి. సి మార్కులు: విద్యార్థుల మధ్య విచక్షణ

ఆర్యా,

ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు యస్. సి. సి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో అదనంగా ఇరువది మార్కులు కలిపినందువల్ల ద్వివిధమైన పరిణామం ఏర్పడుతున్నట్టు శ్రీ సురేంద్రనాథ బెనర్జీ ది జూలై 12వ తేదీ 'విశాలాంధ్ర' పత్రికలో వ్రాసినది చాల ముఖ్యమైనది.

ఈ సందర్భంలో మరో అంశం కూడా మీ దృష్టికి తేదలచాను.

మన రాష్ట్రంలో ఒక్క ఆంధ్ర విశ్వవిద్యాలయం తప్పితే ఇతర విశ్వవిద్యాలయాలేవీ ఇలా యస్. సి. సి కి అదనపు మార్కులు కలపలేదు.

అలాంటప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన విశాఖపట్నం మెడికల్ కాలేజీలోనో, గుంటూరు ఎ. సి. కాలేజీలోనో, [illegible] చదువుతుంటూ యస్. సి. సి లో చేరిన నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలైన జిల్లాల విద్యార్థులకు అదనంగా ఇరవై మార్కులు కలిపి, తమ స్థానిక కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అలా కలపకపోవడం అన్యాయం.

ఒకే జిల్లాకు చెంది, ఒకే ప్రాంతానికి చెంది, వృత్తి కళాశాలల ప్రవేశ విషయంలో ఒకే ప్రభుత్వ నిబంధనలకులోబడి ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న యస్. సి. సి విద్యార్థులు, ఒకే రాష్ట్రంలోని వేర్వేరు యూనివర్సిటీల ఆధ్వర్యాన కాలేజీలలో చదివినంత మాత్రాన ఇట్టి విచక్షణ చూపడం చాలా అన్యాయం.

ఈ అన్యాయాన్ని, విచక్షణను తొలగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణం తగు చర్యలు తీసుకోవాలని, వృత్తి కళాశాలల ప్రవేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు అదనంగా కలిపిన మార్కులను మినహాయించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

జి. రామిరెడ్డి, నెల్లూరు

బీడీ కార్మిక జీతాలు: ప్రభుత్వ నిర్లక్ష్యం

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ అంతటాగల కనీస వేతనాల ప్రభుత్వ ఉత్తర్వు తప్పుడు పద్ధతులవలన ఎంతమాత్రము సక్రమంగా అమలు జరుగుటలేదు. అసలు తెలంగాణా కార్మికులకు ప్రకటించిన జి. వో. లు ప్రభుత్వము అమలు జరిపించేవిధముగా [illegible] హైకోర్టులో [illegible] అవకాశం కలిగింది. [illegible] రెండు సంవత్సరాల నుండి జి. వో. లు హైకోర్టులో ఎటూ తేలకుండా మూలుగుచున్నది. ప్రభుత్వము కనీసము కౌంటర్ ఫైల్ చేయుటలో [illegible] తమ తక్షణ కర్తవ్యము విస్మరించింది. అనేక సార్లు విజ్ఞప్తి చేసిన పిదప గత అసెంబ్లీ సమావేశములో కౌంటర్ ఫైల్ చేసినట్లుగా కార్మిక మంత్రి సెలవిచ్చినారు అయినా యింతవరకూ ఏమీ తేలలేదు.

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ పరిస్థితులలో [illegible] బీడీ కార్మికుల [illegible] దినదినగండంగా గడుస్తున్నది.

కావున ప్రభుత్వము ఇకనైనా మేలుకొని హైకోర్టులో జి. వో. ను రక్షించుటకు తగిన చర్యలు తీసుకొని బీడీ కార్మికులకు కనీస వేతనాలు అమలు జరిపించాలని విజ్ఞప్తి చేయుచున్నాను.

కె. ప్రభాకర్

"బలప్రయోగం అవసరం కావచ్చు"

దక్షిణాఫ్రికా విధానాల విషయమై గినీ హెచ్చరిక

ఐ. రా. స, జూలై 12

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు 'మాలపల్లి' విధానాలను శాంతియుతమార్గాల ద్వారా అంతమొందించేందుకు జరిగే ప్రయత్నాలు విఫలమయితే, బలప్రయోగానికి పూనుకోవడం తప్ప ఆఫ్రికా దేశాలకు మరో మార్గం లేకుండా పోగలదని, గినీ విదేశాంగమంత్రి మిస్టర్ బీవోగ్వి, మాలపల్లి విధానాల [illegible] ఏర్పడిన ఐరాస ఉపసంఘం అధ్యక్షునికి లేఖ వ్రాస్తూ హెచ్చరించారు.

అంతర్జాతీయ సంస్థ అయిన ఐరాస, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం 'మాలపల్లి' విధానాలు అన్నిటినీ, పెడచెవిని పెడుతున్నదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ విధానాలను గురించి చర్చించేందుకు భద్రతాసంఘం సమావేశం కావాలని ఆఫ్రికా దేశాలు కోరడం, దీని విషయమై చేస్తున్న "చివరి శాంతియుత ప్రయత్నము" అని అన్నారు "దీనితో ఇది పూర్తిగా తొలగిపోగలదని" ఆశిస్తున్నామన్నారు.

ప్రజలపై ప్రయోగించేందుకు వీలయ్యే ఎటువంటి ఆయుధాలను కూడా దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి సప్లయి చేయకుండా ఉండడం ఇప్పుడు తీసుకోవలసిన మొదటిచర్య అని ఆయన తన లేఖలో సూచించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు 'మాలపల్లి' విధానాల విషయంలో కొన్ని పశ్చిమదేశాల బాధ్యతను భద్రతా సంఘం ప్రస్ఫుటం చేయగలదని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

నిర్బంధ పొదుపు వాయిదాకు 2 వేల మంది ప్రభుత్వోద్యోగుల విజ్ఞాపన

పాట్నా, జూలై 12

[illegible] తమ జీతాల నుంచి నిర్బంధ పొదుపు పథకాన్ని వాయిదా వేయవలసిందిగా పాట్నా సెక్రటేరియట్ ఉద్యోగులు 2 వేల మంది సంతకాలతో కూడిన విజ్ఞాపనను బీహారు ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝూకు సమర్పించారు.

ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కామేశ్వర ప్రసాద్ యీ విజ్ఞాపనను సమర్పిస్తూ దానిని ప్రధానికి పంపించవలసిందిగా కోరారు.

బస్సు ఛార్జీలను పెంచకండి

ఆర్. డి. ఓ. కు తెనాలి తాలూకా జనసంఘం మహజర్

తెనాలి, జూలై 8

తెనాలి తాలూకా భారతీయ జన సంఘం తరపున [illegible] శ్రీ టి. నారాయణాచార్యులు (రాష్ట్ర సంఘ సహాయ కార్యదర్శి), పూసరాము సుబ్బారావు, ఏ. నాగమల్లేశ్వరరావు, ఆర్. వాసుదేవరావులు నిన్న స్థానిక ఆర్.డి.ఓ శ్రీ ఏ. సత్యనారాయణమూర్తికి రెండు మెమొరాండములు సమర్పించారు.

ప్రభుత్వం తలపెట్టిన బస్సు ఛార్జీల పెంపుదలను విరమించుకోవలసిందిగా ప్రజలచే సంతకాలు చేయించిన మహజరు రెండు వేల సంతకాల మహజరు ఇందులో ఒకటి.

ప్రస్తుతం పంచదార పంపకం సరిగా జరుగుటలేదని అందుచేత ఈ పద్ధతిని రద్దుచేసి కార్డుపద్ధతి ప్రవేశపెట్టాలని రెండవదానిలో కోరారు. (వి. వి.)

శాసనసభ అనుమతి తీసుకోకుండానే బెలూచిస్తాన్ లోని కొన్ని ప్రాంతాలను ఇరాన్ కు ధారాదత్తం చేయడం శాసనసభ హక్కులను ఉల్లంఘించడమేనని ఒక పాకిస్తాన్ శాసనసభ సభ్యుడు విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీతో శ్రీ చావా రామప్పగారికి సంబంధంలేదు

ఉరవకొండ, జూలై 18

అనంతపురం జిల్లా ఉరవకొండ తాలూకా [illegible] గ్రామ నివాసి శ్రీ [illegible] రామప్ప గారికి గత రెండేళ్ళుగా పార్టీ కార్యకలాపాలతో ఏ సంబంధంలేదు. [illegible] కమ్యూనిస్టు కమిటీ నిర్ణయం [illegible] ప్రస్తుతం పార్టీతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు.

ప్రభుత్వంపట్ల చిన్నచూపు బ్యాంకులకు కినుక

న్యూఢిల్లీ, జూలై 18

నిర్బంధ పొదుపు పథకం ప్రకారం వసూలయ్యే మొత్తాన్ని తీసుకునే అవకాశం, దేశంలోని షెడ్యూల్ బ్యాంకులన్నింటికి కల్పించాలని కోరుతూ, భారతీయ బ్యాంకుల సంఘం కేంద్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేయనున్నది.

బ్యాంకుల విస్తృతి దృష్ట్యా కొన్నింటికి ఈ అవకాశం లేకుండా చేయడం, పెద్ద బ్యాంకులకు మాత్రం ఈ అవకాశం ఇవ్వడం షెడ్యూల్ బ్యాంకుల పరువుకు భంగం కలిగించినట్లుగా భావిస్తున్నారు.

చిన్న బ్యాంకుల యజమానులు ఈ విషయంలో తమ నిరసనను రిజర్వు బ్యాంకు గవర్నరుకు కూడా తెలియజేయనున్నారు.

కేరళ మంత్రుల అవినీతి చర్యల శాస్త్రి విచారణ

న్యూఢిల్లీ, జూలై 13

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, పరిశ్రమల మంత్రి శ్రీ కె. ఎ. దామోదర మీనన్ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రస్తుతం వ్యక్తిగత విచారణ జరుపుతున్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ [illegible] పురస్కరించుకొని శాస్త్రి ఈ విచారణ జరుపుతున్నట్టు తెలుస్తున్నది. హోం మంత్రి తనకున్న మార్గాల ద్వారా ఈ విచారణ జరుపుతున్నారు.

కేరళ మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ గత మాసం ప్రధాన మంత్రి దృష్టికి తెచ్చారు.

ఈ విషయంపై సంప్రదింపులకై శ్రీ గోవిందన్ నాయర్, శంకర్, దామోదర మీనన్ గార్లను జూలై 19వ తేదీన ఢిల్లీకి రావలసిందిగా ప్రధాని కోరారు. అప్పటికి శాస్త్రి తన విచారణ ఫలితాన్ని ప్రధానికి నివేదించగలరు.

హోంమంత్రి విచారణ నివేదిక [illegible], కేరళ కాంగ్రెస్ నాయకుల భవిష్యత్తు [illegible] ఆధారపడి ఉంటుందని అనుకుంటున్నారు.

నిర్బంధ పొదుపు అత్యవసరమట

శ్రీ మొరార్జీ ప్రసంగం

న్యూఢిల్లీ, జూలై 12

ప్రావిడెంట్ ఫండ్ రూపంలో [illegible] నిర్బంధ పొదుపు పథక [illegible] కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఆదివారం [illegible] ప్రసంగిస్తూ అన్నారు.

"నిర్బంధ పొదుపు [illegible]

రక్షణ బాధ్యతలను [illegible] ఆర్థికాభివృద్ధికి [illegible] ప్రజలు [illegible] అభివృద్ధికి [illegible] లోనైనప్పటికీ దీక్ష [illegible] గ్రామంలో పారిశ్రామికాభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరం" అని శ్రీ మొరార్జీ అన్నారు.

ద. ఆఫ్రికాతో హాంగ్‌కాంగ్ వాణిజ్య సంబంధాలు తెగతెంపు

వియన్నా, జూలై 12

దక్షిణాఫ్రికా జాతివివక్షత, జాతి విభజన విధానాలకు వ్యతిరేకంగా హాంకాంగు దక్షిణాఫ్రికాతో వాణిజ్య సంబంధాలను తెగత్రెంపులు చేసుకొన్నట్లుగా [illegible] వార్తాసంస్థ తెలియజేసింది.

అణ్వస్త్రప్రయోగాల నిషేధంపై మాస్కోలో త్రిపక్ష చర్చలు

అనుసరించవలసిన వైఖరి బ్రిటిష్ అమెరికా ప్రతినిధి వర్గాల ఏకీభావం

లండన్, జూలై 13

అణ్వస్త్ర ప్రయోగాలు నిషేధించే ఒప్పందంపై సోమవారం నాడు మాస్కోలో జరగనున్న చర్చల సందర్భంగా బ్రిటిష్ అమెరికా ప్రతినిధివర్గాలు సమిష్టిగా అనుసరించవలసిన విధానాలపై ఈ రెండు దేశాల ప్రతినిధుల [illegible] అంగీకారం కుదిరినట్లు [illegible] వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ వారంలో ఈ రెండు ప్రతినిధి వర్గాల మధ్య జరిగిన ఒక సమావేశంలో ఈ అంగీకారం కుదిరినట్లు ఈ వర్గాలవారు చెప్పారు.

మాస్కోలో జరగనున్న ఈ చర్చలలో బ్రిటిష్, అమెరికా ప్రతినిధులు [illegible] ఆధారాలను [illegible] తెలియజేశారు.

ప్రారంభంలో [illegible] లక్ష్యం, అణ్వస్త్ర ప్రయోగాల [illegible] ఒప్పందం చేసుకోవడం, ఒక వేళ అది సాధ్యం కాకపోతే, పాక్షిక [illegible] కానిదని [illegible] వర్గాలు చెప్పాయి.

[illegible] అణ్వస్త్ర [illegible] ప్రతినిధివర్గాలు [illegible]

ఐక్య అరబ్ రిపబ్లిక్ విషవాయువును ప్రయోగించలేదు

ఐ. రా. స. పరిశీలకుల ప్రకటన

ఐ. రా. స. జూలై 13

ఎమెన్ - సౌదీ అరేబియా ప్రాంతంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ విషవాయువును ప్రయోగించినట్లు ఎటువంటి ఆధారాలు కన్పించలేదని ఐ. రా. స. పరిశీలకులు [illegible] అన్నారు.

విషవాయువు ప్రయోగించినట్లు లండన్ పత్రికలో [illegible] ఐ. రా. స. పరిశీలకులు [illegible] ఆ ప్రాంతం ఎమెన్ రాయలిస్టు సైన్యం చేతుల్లో [illegible] ఐ. రా. స. ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

విషవాయువు ప్రయోగించటం [illegible] ఐ. రా. స ప్రధాన కార్యదర్శి [illegible] కోరారు.

జలవిద్యుత్ కర్మాగారాల నిర్మాణంలో రష్యా సాధించిన అద్భుతప్రగతి

నేటి సోషలిస్టు సమాజ పరిస్థితులే ఈ అభివృద్ధి వేగానికి కారణం

క్యూబా ప్రధాని కాస్ట్రో టెలివిజన్ ప్రసంగం

జూన్ 4 వ తేదీన క్యూబా ప్రభుత్వ ప్రధాని ఫైడెల్ కాస్ట్రో రేడియో, టెలివిజన్లలో ప్రసంగించుతూ, సోవియట్ లో తన పర్యటన అనుభవాలను వివరించారు. ఆ సందర్భంలో పత్రికా విలేకరుల ప్రశ్నలకు జవాబులిస్తూ ఇచ్చారు. ఆయన ఉపన్యాసంలోని భాగాలను ఇక్కడ పొందుపరుస్తున్నాం. సోవియట్ లో జరుగుతున్న అద్భుత నిర్మాణాభివృద్ధికి కాస్ట్రో ముగ్ధులయ్యారనేది ఈ ఉపన్యాసంవల్ల స్పష్టమౌతున్నది

ప్లానింగ్ లో వారికి (సోవియట్ ప్రజలకు) విస్తృత అనుభవం వుంది. భారీ పరిశ్రమలపైన ప్రధానంగా కేంద్రీకరించుతూ ఆర్థికాభివృద్ధి విషయంలో సరియైన దృక్పథం వారు అవలంబించారు. సోవియట్ అధికారం దేశమంతా విద్యుదీకరణ కలిస్తే కమ్యూనిజం అనే లెనిన్ ఆదేశం పూర్తిగావింపబడుతోంది. విద్యుదీకరణ అంటే, పారిశ్రామికీకరణతో కూడివుంటుంది. ఎక్కువ విద్యుచ్ఛక్తి వుంటే, స్వయంచలన శక్తుల పరిశ్రమలు, యంత్ర పరికరాలు తయారవుతాయి. అంటే పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుతుంది.

థర్మల్ పవర్ స్టేషన్ల (జల విద్యుత్ కర్మాగారాల) నిర్మాణం గురించి శ్రద్ధ వహించడం మనం చేస్తున్న మంచి పనులలో ఒకటి.

సోవియట్ నిర్మించిన మొట్టమొదటి హైడ్రో-పవర్ స్టేషన్ 50 వేల కిలోవాట్ల శక్తిగలది అని వారు చెప్పారు. తర్వాత నీపర్ పైన ఒకటి కట్టారు. ఇంకా పెద్ద స్టేషన్లు కూడా కట్టారు. మొదట నిర్మించిన స్టేషనుకు అందరెట్లు స్టేషన్లను ఇప్పుడు నిర్మిస్తున్నారు.

మొదట నిర్మించిన హైడ్రో-పవర్ స్టేషన్ గురించి వారు చాలా గర్వపడతారు. చాలా గడ్డురోజుల్లో లెనిన్ దానిని నిర్మింప ప్రారంభించారు. జార్ సామ్రాజ్యపు రోజులతో పోల్చితే విద్యుదుత్పత్తి వందలకొలది రెట్లు పెరిగింది.

ఈ విషయంలో కొన్ని అంకెలు చూస్తే మనకొక అభిప్రాయం ఏర్పడుతుంది. వాల్గోగ్రాడ్ హైడ్రోపవర్ స్టేషన్ (22 వ పార్టీ కాంగ్రెసు తన పేరు దానికి పెట్టారు) 25 లక్షల కిలోవాట్లకు పైగా విద్యుచ్ఛక్తి కలిగివుంది.

క్యూబా అంతా కలుపుకున్నా 10 లక్షల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉండదు. ఇది సుమారు సంఖ్య అని చెబుతున్నాను. కొంచెం ఎక్కువ ఉండవచ్చు, తక్కువ ఉండవచ్చు. సోవియట్ లో ఒక్క హైడ్రో-పవర్ స్టేషన్ లోనే, క్యూబాలో ఉన్న అన్ని ఎలక్ట్రికల్ పవర్ స్టేషన్లలోను ఉత్పత్తి అయ్యేదానికి మూడు రెట్లు ఉత్పత్తి అవుతున్నది. అదేమైనా పెద్ద స్టేషనా? కాదు. అందులో ఎంత మంది పని చేస్తున్నారు? 22 మంది అనుకుంటాను. కాదు. ఇంకా తక్కువే. ఆరు లేక పది, ఏది ఏమైనా 20 కంటె మించదా సంఖ్య.

అదే మొత్తం విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి ఎంతమంది కార్మికులు అవసరం? అందుకు ఎన్ని థర్మల్ పవర్ స్టేషన్లు అవసరం? ఇందుకు జవాబు: 22 వేల మంది పనివారు. దీని అర్థం, పనివారికి బదులుగా నదినే పని చేయించుతారు. ఆ గుణకారం మాత్రం, థర్మల్ పవర్ స్టేషన్లకు అవసరమైన 22 వేల మంది కార్మికులకు బదులు చేస్తాను. ఆర్థికాభివృద్ధిలో, మానవ శ్రమ ఉత్పాదకత్వంలో, సోవియట్ ఎంత ముందంజ వేసిందో ఇది తెలియజేస్తుంది. ఆర్థిక రంగంలో ఇతర కార్యకలాపాలకు వేలాది కార్మికులను మరలించడానికి అవకాశం కల్గించిందో తెలియజేస్తుంది.

ఇర్కుట్స్క్ లోని అంగారా వద్ద ఉన్న హైడ్రో పవర్ స్టేషన్ 6 లక్షల కిలోవాట్ల శక్తి కలిగివుంది. 10 వేల టన్నుల టాంకర్లు దానికి అవసరం వుంటుంది. ఎంతమంది కార్మికులు అవసరమో నాకు తెలియదు.

వాస్తవంగా, మొత్తం పనంతా అరుగురు కార్మికులు నిర్వహించుతున్నారు— సరిగా నల్గురో ఆర్గురో కచ్చితంగా కాని నల్గురు నుండి ఆర్గురు వరకు ఉంటారు. ఈ స్టేషన్ కు నూనె ఏమాత్రం ఉపయోగించరు. ఆ సరస్సులోని నీరంతా పూర్తిగా వినియోగించాలంటే 400 ఏండ్లు ఎదురుచూడవలెనంటారు.

ఉదాహరణకు 22 వేలమందికి బదులుగా 15 వేల మంది పనిచేసే హైడ్రో-ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఉన్నదనుకోండి. ఆరు లక్షల కిలోవాట్లకు 40 టాంకర్లు అవసరమైతే, 25 లక్షల కిలోవాట్లకు 160 టాంకర్లు-అంటే వాటి రవాణా అవసరం. ఒక్కొక టాంకర్-10 వేల టన్నుల నూనె మోసే దినం-అవసరం. ఈ 22 వేల కార్మికులగాక అదనంగా నూనె ఉత్పత్తి వేలాది కార్మికులు కావాలి. పడవల్లోకి ఆయిల్ ను ఎగుమతి చేయడానికి వేలాది కార్మికులు కావాలి. నూనె పడవలు నడపడానికి వేలాది కార్మికులు కావాలి. రేవుల్లో పడవలనుండి నూనె దించుకుని చేయడానికి కూడా వేలాది కార్మికులు కావాలి. అందు చేతనే అలాంటి హైడ్రో-పవర్ స్టేషన్, ఏదో రూపంలో 50 వేల మంది కార్మికుల స్థానే పనిచేస్తుంది. ఇంతేగాక, నూనెను పడవల ద్వారా, రైళ్ల ద్వారా పంపడానికి, నూనె ఉత్పత్తి చేయడానికి అయ్యే ఖర్చులు చూడండి. మరో విధంగా చెప్పాలంటే, ఇదంతా ఉత్పత్తి అత్యద్భుతమైన ప్రమాణంలో పెంచుతుంది.

ఎక్కువ వాట్ల శక్తిగల రెండు నిర్మించారనుకోండి. ఒక్క సంవత్సరంలో ఈ విద్యుచ్ఛక్తి వేలాది కిలోమీటర్లకు సరఫరా చేయడానికి వీలవుతుంది. బొగ్గు గనుల ఉపయోగించితే, రైళ్ల ప్లాట్ ఫారాల మీదకు బొగ్గు తీసుకువెళ్ళాలి. నూనె ఉపయోగించాలంటే, నూనె టాంకర్ల ద్వారానో, లేక పడవల ద్వారానో, ప్రత్యేక లారీల ద్వారానో, రైలు ద్వారానో సరఫరా చేయాలి.

ఇప్పుడు చెపినంతటినీ మన ఆర్థిక విధానంతో సోదాహరణంగా పోల్చి చూదాం.

ఈ విద్యుచ్ఛక్తితో మనం సాధించగలదేమిటో సుస్పష్టమే. దీనిని వేలాది మైళ్లు సరఫరా చేయవచ్చు. రవాణాకు, ఎలక్ట్రిక్ రైళ్లు నడపడానికి ఉపయోగించవచ్చు. సబ్ వేలలో కూడా వాళ్లు ఎలక్ట్రిక్ రైళ్లు నడుపుతున్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయ్యే స్థానానికి వందలాది కిలోమీటర్ల దూరాన వున్న పరిశ్రమలను నడపవచ్చు. అలాంటి పనులకోసం విద్యుత్తును ఇదివరకే ఉత్పత్తి చేస్తున్నారు కూడా.

సోవియట్ లోకల్లా పెద్ద హైడ్రో పవర్ స్టేషన్, అమెరికాలోకల్లా పెద్ద హైడ్రో పవర్ స్టేషన్ కు రెట్టింపు శక్తిగలది సుమండీ.

ఆ విధంగా వచ్చిన విద్యుత్తు — ప్రధానశక్తి - ఏ మెషిన్ పరికరంలో నైనా ఒకేరకమైన ఫలితాన్ని ఇస్తుంది; కాని యంత్రాలతో పనిచేసే లేత్ లు విద్యుచ్ఛక్తితో పనిచేసే లేత్ లు ఒకే విధమైనవి కావు, ఇంధనాలు, శ్రమ ఖర్చులు గణనీయంగా తగ్గించబడతాయి.

ఇంకొక ఉదాహరణ ఇస్తాను. ఆర్థికాభివృద్ధి అంటే ఏమిటో, సహజ సంపద వనరులను, శ్రామిక ఉత్పాదక శక్తిని పెంపొందించుటలో ఉపయోగించుట అంటే ఏమిటో ఈ ఉదాహరణ తెలియజేస్తుందనుకుంటాను.

అదే అంగారా నదిపైన ఇంకా కొంత అవతల, బ్రాట్స్క్ హైడ్రో పవర్ కర్మాగారం వుంది. దానికి 45 లక్షల కిలోవాట్లు. వాల్గోగ్రాడ్ కర్మాగారానికి ఇది రెండు రెట్లు. అందులో దాదాపు సగభాగం అప్పుడే పనిచేస్తూవుంది. దాని జనరేటర్లు ఒక్కొక్కటి 2,25,000 కిలోవాట్ల శక్తిగలవి. ఆ నదిపైన హైడ్రో - పవర్ స్టేషన్ నిర్మించడానికి, చాలా తీవ్రమైన సాంకేతిక సమస్యలను పరిష్కరించవలసివచ్చింది. ఆ నదీజలాలను ఎలా అదుపులో పెట్టాలనేది మొదటి సమస్య. రెండవది పెద్ద పెద్ద బరువైన మంచుగడ్డలు కొట్టుకొని వస్తుంటే వాటిని ఏం చెయ్యడం? నిర్మాణంలో కట్టడాలు మంచు కరిగే రోజుల్లో ఈ మంచు గడ్డలవల్ల పూర్తిగా నాశనమయ్యే అవకాశం ఉంది. ఇలాంటివే అనేక సమస్యలున్నాయి. ఒక వంతెన కట్టడం చాలా సులభం అని అనిపించుతుంది. కాని ఆ వంతెనను 500, లేక 600 నుండి 900 మీటర్ల దాకా పొడవున్న నిర్మించాలని, ఆ నది ఉధృతంగా పరుగులెత్తే నదియని, పెద్ద పెద్ద మంచుగడ్డలు నదిలో ప్రవహించుతూ ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఇంతేగాకుండా, మనిషి అన్నవాడు ఒక్కడైనా లేని సైబీరియా అరణ్యాలలో ఈ నదిపైన వంతెన నిర్మించాలి. అన్ని రకాల ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, అన్ని వృత్తులకు చెందిన కార్మికులు, అక్కడికి వెళ్ళి పనిచేస్తారు. వారిని కమ్యూనిస్టు పార్టీ, యంగ్ కమ్యూనిస్టు లీగ్ సమీకరించింది.

అక్కడ అత్యంత ఆధునిక పద్ధతులు అవలంబించబడ్డాయి. బ్రహ్మాండమైన క్రేన్లు ఉపయోగించారు. నాకు అప్పుడు ఓస్కానీ జ్ఞాపకం వచ్చింది. ఓస్కానీలో పెద్ద క్రేను ఉపయోగించడం కష్టమనుకుంటాను. పెద్ద పెద్ద బరువులు ఎత్తగల బ్రహ్మాండమైనలోహ యంత్రాలుగా నాకు కన్పించాయి. అవసరమైతే అవి అవసరమైన బోట్లు దించుతాయి. రష్యాలో ఎలాంటి నిర్మాణ పద్ధతులు అవలంబించారో, ఎలాంటి బలమైన కట్టడాలను నిర్మించారో తెలుసుకొంటే ఆశ్చర్యం కలుగుతుంది! వేర్వేరు భాగాలను కలుపుట ద్వారా నిర్మాణం కొనసాగుతుంది. ఒక రిజర్వాయర్ లో నీరు నింపుతూ ఉండగానే, ఆ తర్వాత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవడానికి వీలుగా నిర్మాణం పూర్తి అవుతుంది. ఇదే ఆ సమస్యల పరిష్కార విధానం. కొన్ని కాలాల్లో నది నీటి మట్టం పెరుగుతూ ఉంటుందని కూడా గుర్తుంచుకోవాలి.

ఆ నిర్మాణం చివరి స్థాయికి చేరకముందే అక్కడి ప్రజలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పూర్తిచేసుకొంటారు. మహత్తర ప్రమాణాలతో ప్రారంభించుతారు. అంతేకాదు పూర్తికాకముందే, మొట్టమొదటి విద్యుత్తు యంత్రాలు పని ప్రారంభించుతాయి. ఇదొక రకం ఇంజనీరింగ్ నిర్మాణం. ఈ నిర్మాణం సాగించిన వారి పేర్లను చరిత్రలో ప్రసిద్ధులుగా చేసేటటువంటి రకం ఈ ఇంజనీరింగ్ నిర్మాణం. దీనిని నిర్మించడానికి వేల కొలది కార్మికులు వచ్చారు. 50 సెంటీ గ్రేడ్ తక్కువ (మైనస్) కు శీతోష్ణ స్థితి పడిపోయినా కూడా అందు పని చేయడానికి వారు వచ్చారు. నిర్మాణస్థలంలో పని చేస్తున్న ఆ స్త్రీ పురుషులు, సైబీరియాలోని అపార సహజ సంపదలను పెంపొందించుతున్నారు.

అయితే ఆ అభివృద్ధి చేయడం, ఉత్తర అమెరికాలో పశ్చిమ భాగాన్ని అభివృద్ధి చేసినట్లు చేయడం కాదు. "పశువుల కాపర్లు", కాల్పులు, హత్యలు, బళ్లపై దాడులు, ఇండియన్లను మట్టుపెట్టడం లాంటి చరిత్ర లేదక్కడ. లేదు, లేదు. అక్కడ పథకం ప్రకారం, చాలాబాగా రూపొందించిన పథకం ప్రకారం, అభివృద్ధి కొనసాగుతుంది. అది ఒకరి నొకరు చంపుకొనడం ద్వారా జరగడం లేదు. చాలా సన్నిహితంగా విస్తృతి కల్గిన, సుసంఘటితులైన, గాఢమైన ఉత్సాహంగల, తాము చేసే పనికి గర్వపడే ప్రజలచే ఆ అభివృద్ధి కొనసాగుతూవుంది. తూర్పు సోవియట్ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి అవలంబించుతున్న పద్ధతులు అవి. పెట్టుబడిదారీ విధానంక్రింద, సోషలిజంక్రింద జరిగే విభిన్న అభివృద్ధి విధానాలవి. ఉత్తర అమెరికాలోని పశ్చిమ భాగం అభివృద్ధిచెందిన తీరూ, సోషలిస్టు పరిస్థితులక్రింద తూర్పు సోవియట్ ప్రాంతం అభివృద్ధి చెందే తీరుకూ తేడా పద్ధతులవి. పెట్టుబడిదారీ వర్గానికి ముఖ్యంగా ఇది నేర్పే పాఠం చాలా వుంది. చాలా ఆసక్తికరమైన విషయాలను అది నేర్పగలదు.

ఇదే సోవియట్ యూనియన్ లో ఆర్థిక విధాన ఫలితం నిర్మింపబడుతున్న 45 లక్షల కిలోవాట్ల హైడ్రో పవర్ కర్మాగారం పూర్తి కాగానే, అది అన్నిటికన్నా పెద్ద హైడ్రో-పవర్ కర్మాగారం అవుతుంది. వాల్గోగ్రాడ్ హైడ్రో-పవర్ కర్మాగారంకన్నా పెద్దదవుతుంది. కాని కొన్నాళ్ళకు దీనికూడా మించిన పెద్ద హైడ్రో ఎలక్ట్రిక్ కర్మాగారం యెనిసీ నదిపైన కట్టబోతున్నారు. ఈ నదిలోకే అంగారా నదికూడా ప్రవహించుచున్నది. అంగారా నదిపైన బ్రాట్స్క్ హైడ్రో పవర్ కర్మాగారం నిర్మింప బడుతూంది. క్రాస్నొయార్స్క్ వద్ద బ్రాట్స్క్ కంటె పెద్ద హైడ్రో-పవర్ కర్మాగారం ఇప్పుడు నిర్మాణంలో వుంది.

అంతేగాదు. ఇంకా చెప్పవలసి వుంది. ఇంకా పెద్ద హైడ్రో-ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్లు నిర్మింప దలిచారు. లేనా నదిపైన 2 కోట్ల కిలోవాట్ల హైడ్రో-స్టేషన్ నిర్మింప బోతున్నారు. దీని అర్థం సోవియట్ ప్రజలు 2 కోట్ల కిలోవాట్ల హైడ్రో స్టేషన్లు కూడా నిర్మించగల స్తోమతు ఉన్నవాళ్ళన్న మాట.

ఇంకా చూడండి: ఈ క్రేనులన్నీ, ఈ పరికరాలన్నీ ఇవంతా ఎక్కడ ఉత్పత్తి అవుతున్నవి? ప్రధాన మెషీన్ నిర్మాణ కర్మాగారాల్లోనే. ఈ కర్మాగారాలుకూడా నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. ఈ జనరేటర్లను ఎక్కడ తయారు చేస్తున్నారు? లెనిన్ గ్రాడ్ లో. ఆ క్రేన్ ఎక్కడ తయారవుతుంది? ఫలానా ఫలానా పట్టణంలో, వంతెనలను నిర్మించే ఈ ఉత్పత్తి సాధనాలన్నీ, ఆ వంతెనల నిర్మించే ఈ సామగ్రి అంతా భారీతరహా ఇంజనీరింగ్ మెటలర్జికల్ కర్మాగారాల్లో తయారవుతున్నాయి. ఈ కర్మాగారాలు నిరంతరం పెరుగుతూవున్నాయి.

సాధారణ అభివృద్ధి క్రమంలోనే ఇవన్నీ పరస్పర సహాయకారిగా తయారవుతున్నాయి. ఒక కోటి కిలోవాట్ల హైడ్రో-స్టేషన్ నిర్మించిన తర్వాత, కోటి కిలోవాట్లకంటే ఎక్కువ శక్తిగలిగిన పవర్ స్టేషన్లను నిర్మించిన తర్వాత, పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాం! శ్రామిక శక్తి ఎంత పొదుపు అవుతుందో ఊహించండి! 20 లక్షల కిలోవాట్ల పవర్ స్టేషన్ ఎంత శ్రమశక్తిని పొదుపు చేస్తుందో మనకు సూత్రప్రాయంగా ఒక అంచనా ఏర్పడుతుంది. ప్రధాన విద్యుత్తును ఉత్పత్తి చేయడానికయ్యే ఖర్చులను ఎంత ఆదా చేస్తుందో ఒక అంచనాను ఊహించుకోగలం. అలాంటప్పుడు 1 కోటి కిలోవాట్ల పవర్ స్టేషన్ సంగతి ఊహించుకోండి. ఇవి ఎక్కడో దూర కేంద్రాల నుండి టెలివిజన్ ద్వారా ఆటోమాటిక్ గా కంట్రోలు చేయబడతాయి. ఈ కంట్రోలు కేంద్రానికి మీటలు, టెలివిజన్ ఉంటాయి. ఇప్పుడు మీరు చూస్తున్నది వింటున్నది టెలివిజన్ ద్వారా రాజకీయ ప్రసంగం. కాని సోవియట్ లో టెలివిజన్ను దీనికి మాత్రమే ఉపయోగించడం లేదు... మనకు టెలివిజన్ ఖోట్టా ప్రచార వినోదాలకోసం మాత్రమే వుపయోగపడుతూంది. కాని సోవియట్ లో ఉత్పత్తికి ప్రత్యక్ష సాధనంగా అది వినియోగపడుతూంది. కంట్రోల్ కేంద్రంలో ఉన్నవ్యక్తి యంత్రాల్ని, పరికరాల్ని చూడగలుగుతాడు. ఆ చిన్న గదిలో కంబలుకొని అనేకమంది నిర్వహించే ప్రతి చిన్న పనిని చూడ గల్గుతాడు.

ఇంతేగాదు. ఇంకా చాలావుంది. సోవియట్ యూనియన్ అంతటా సరిపడే విద్యుత్తు గ్రిడ్ ను నెలకొల్ప బోతున్నారు. అప్పుడే అది నిర్మాణంలో వుంది. మాస్కోనుండి అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్లనూ నడపడం దానివల్ల సాధ్యమవుతుంది. దీని అర్థం బ్రాట్స్క్ హైడ్రో స్టేషన్ ను మాస్కోనుండి కేంద్ర కంట్రోల్ పాయింటునుండి కేంద్ర నిర్వహణా విధానం ద్వారా కంట్రోల్ చేయవచ్చునన్నమాట. ఈ విధంగా, అన్ని హైడ్రో - ఎలక్ట్రిక్ స్టేషన్లనిటిని నడపవచ్చు. ఈ విధమైన ఆటోమేషన్ అప్పుడే ప్రారంభమయింది.

ఈ ఉత్పత్తి ప్రధాన సాధనాలన్నీ నిర్మించడంలో సోవియట్ ప్రజలు సృష్టించుకున్న పరిస్థితులవల్లనే ఆర్థికాభివృద్ధి వాస్తవంలో ఇంత వేగంగా జరిగింది. సోవియట్ ప్రజలు వేసుకొన్న 20 ఏళ్ళ ప్రణాళిక పూర్తి అయ్యేసరికి, ఆ దేశంలో పూర్తి ఉత్పత్తి పెట్టుబడిదారీ దేశాలన్నింటి ప్రస్తుత ఉత్పత్తి అంతా కలిపితే ఎంత అవుతుందో ఆ మొత్తాన్ని మించుతుంది. అమెరికాను, పెట్టుబడిదారీ దేశాలను ఉత్పత్తిలో సోవియట్ మించిపోవడానికి, సోవియట్ ప్రజలు నిర్మించుకున్న పరిస్థితులలోనే నిజమైన ప్రాతిపదిక వుంది. ఎన్నడూ మనమెరుగని వేగాలతో జరిగే ఈ అభివృద్ధిని గురించిన వాస్తవికత జీవితమే మాకు తెలియజేస్తూంది.

ఈ కర్తవ్యాన్ని నిర్వహించడంలో సోవియట్ ప్రజలు యావన్మంది పాల్గొంటున్నారు. చేసే పనులపట్ల వారు ఉత్సాహాన్ని ప్రదర్శించుతున్నారు. వారు చేసే పనిలో ఉత్సాహం, వారిలో కనపడే సుఖదుఃఖాల కతీతమైన వైరాగ్యం, అత్యంత వినమ్రభావం- ఇవన్నీ సోవియట్ పౌరుని దృక్పథాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

* * *

ఆహారం

సోవియట్ ప్రజల ఆహారం గురించి మీకు చెప్పాలి. వారు తీసుకొనే ఆహారం సమృద్ధిగా, అనేక వంటకాలతో కూడి ఉంటుంది. మన వాతావరణంకన్నా వారి వాతావరణానికి ఆ ఆహారం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. వాళ్ళకు ఎలా తినాలో తెలుసు. తమ వాతావరణానికి అనుగుణమైన ఆహారాన్ని వారు బాగా తీసుకుంటారు. అయితే అలాంటి ఆహారానికి అలవాటుపడటం మాకు కొంచెం కష్టం అయింది.

సోవియట్ లో ఆహారం సమృద్ధిగా తీసుకొంటారు. ఉదాహరణకు, మనిషి ఒకటికి సగటున తీసుకొనే రొట్టె తూకం రెండు పౌండ్లు ఉంటుంది. ఇది అనాథాలో సగటు మాట. దాని బట్టి వారెంత ఆహారం తీసుకుంటారో మీరు లెక్కించుకోవచ్చు. మనం సాధారణంగా 100 గ్రాముల రొట్టె తీసుకొంటాము. మరి కొందరు ఇంకొంచెం ఎక్కువ తింటారు. మరి కొందరు తక్కువ తింటారు. అయితే సోవియట్ ప్రజలు సగటున మనిషి ఒకటికి 750 గ్రాముల రొట్టె తింటారు. వారింకా ఎక్కువ తినే ఆహారపదార్థాలు చాలా ఉన్నాయి. వారికి కొన్ని పదార్థాలు ఎక్కువగా ఉన్నాయి. మరి కొన్ని తక్కువగా ఉన్నాయి. కాని సోవియట్ లో వాతావరణం, పని పరిస్థితులు సమృద్ధి ఆహారం అవసరమయేటట్లు ఉన్నాయనడంలో సందేహం లేదు.

సోవియట్ యూనియన్ లో బాగా ఆహారం తీసుకొనే ప్రజల్ని, చక్కగా దుస్తులు వేసుకొనే వారిని చూశాం. అది కూడా వారి విశిష్ట లక్షణం.

* * *

బాలబాలికలు

లక్షలాది పిల్లల్ని ఒక విధమైన యూనిఫారమ్ లో చూదాం. సుసంఘటితులైన చాలమంది పిల్లల్ని చూశాం. వారికి దుస్తులు బాగా ఉన్నాయి. మంచి కాలిజోళ్లు ఉన్నాయి. బాగా తిండి తింటారు. సోవియట్ యూనియన్ లోని పిల్లల్ని చూడగానే వెంటనే మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. వాళ్ళు చాలా మర్యాద మాత్రులు. వారికి చాలా మంచి దుస్తులు, జోళ్లు ఉంటాయి.

* * *

భూగర్భ మార్గం

కీవ్ లో "భూగర్భ మార్గం" ఉంది. దీనినివాళ్లు 'మెట్రో' అనిపిలుస్తారు. మనకు భూగర్భ మార్గాలు లేవు. అమెరికా వాళ్ళు చెప్పే "భూగర్భ మార్గాలు" తప్ప మనకు అవి ఏమియు తెలియదు.

కీవ్ "భూగర్భ మార్గం" లో ట్రాలీ బస్సులు నడుస్తాయి. రబ్బరు టైర్ల చక్రాలుగల ఈ బస్సులు ప్రయాణీకులకు బాగా ఉపయోగపడతాయి. వాటికి పెట్రోల్ ఉపయోగించరు. గాలిని కలుషితం చేయవు. అక్కడ మోటారు రవాణా కూడా ఉంది. మనకు రవాణా ఒకరకం మాత్రమే. మనకు చెట్లూ చేమలూ లేవు. వేలకొలది బస్సులు మనకి ఉన్నాయి. అవి గాలిని గ్యాస్ తో కలుషితం చేస్తున్నాయి. ఆ గాలిని శుద్ధి చేయడానికి చెట్లూ చేమలూ మనకు లేవు. మనకు భూగర్భ మార్గాలు లేవు.

కాని ఒక రోజు మనమూ వీటిని సాధిస్తాం.

ఈ ప్రధాన సమస్యలన్నీ ఎలా పరిష్కరించవచ్చునో మనం తెలుసుకొందాం. కీవ్ లోని మెట్రో (భూగర్భ మార్గం) ను సందర్శించడం తటస్థించింది. ఇలాంటివి ఇతర పట్టణాల్లో కూడా ఉన్నాయి. కొన్ని ఇంతకంటే మంచివి కూడా ఉన్నాయని చెప్తారు. నేను న్యూయార్క్ లోని భూగర్భ మార్గాన్ని చూశాను. కీవ్ భూగర్భ మార్గంతో పోల్చి చూస్తే అది చాలా నాసిరకం.

న్యూయార్క్ భూగర్భ మార్గం ప్రత్యేకలక్షణం ఏమిటి? మురికి మురికిగా ఉండే నిరాశా వాతావరణం, ధూళి, రాక్షస రణగొణధ్వని. మీరు ప్రవేశించేముందు, వెళ్లిపోయేముందు ఎస్కలేటర్ (భూగర్భంలోని రైలులోకి మోటారుతో ప్రవేశించడానికి నిచ్చెనలాంటిది) ఉంటుంది జ్ఞాపకం ఉంచుకోండి. కీవ్ మెట్రోలో ఎస్కలేటర్లు ప్రత్యేకంగా చాలా పరిశుభ్రంగా ఉంటాయి. అవి మెరుస్తూ ఉంటాయి. అక్కడ ఒక్క చిన్న కాగితం ముక్క కూడా కనుపించదు. అవి చాలా ఆధునికంగానూ, అత్యంత పరిశుభ్రంగానూ ఉన్నాయి. ఇందువల్ల రవాణాసమస్య పరిష్కారం అవుతున్నది. ఇదే సమయంలో ప్రయాణం సుఖోత్సవంగా కూడా ఉంటున్నది. కీవ్ లో మెట్రోద్వారా నేను చిన్న ట్రిప్ వెళ్ళాను.

కీవ్ అలాంటి పట్టణం. కావలసినన్ని చెట్లు చేమలూ పచ్చికలూ. రవాణాకు చాలా అవకాశాలున్న నగరం. ఇంతే గాక అత్యద్భుతంగా నిర్వహించబడే రవాణావిధానంగల పట్టణం. పూర్తిగా ఆరోగ్య జీవితం కలది. సోవియట్ యూనియన్ లోని అన్ని పట్టణాల విషయంలోను ఇదే వర్తించుతుంది.

* * *

ఇండ్ల నిర్మాణం

సోవియట్ యూనియన్ లో జరుగుతున్న నిర్మాణం గురించి ప్రస్తావించి కాస్ట్రో ఇలా అన్నారు:

"మీకు [illegible] ఉన్నట్లయితే, మీకు తెలుసున్నట్లయితే పార్టీ కాంగ్రెసులోని కామ్రేడ్ కృశ్చేవ్ రిపోర్టును, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాన్ని మీరు చదివి వున్నట్లయితే, ఈ విషయమై మీకు ఒక అభిప్రాయం ఏర్పడి వుంటుంది. కాని అది ఏదో అస్పష్టమైన అభిప్రాయమే. ప్రస్తుత సమయంలో ఉన్న ఆర్థికాభివృద్ధి ప్రమాణాన్ని గురించి నిశ్చిత అభిప్రాయాన్ని, ప్రతిరోజూ అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతున్నదనే విషయమై నిశ్చితాభిప్రాయాన్ని ఏర్పరచుకోవడం అనేది వేరే విషయం.

ఉదాహరణకు భవననిర్మాణం తీసుకుందాం. ఇండ్ల నిర్మాణం అంటే, మనుష్య అవసరాలను తీర్చడం అన్నమాట. లక్షలాది ప్రజలకు యిండ్లు నిర్మింపబడుతున్నాయి. అంతేగాకుండా అద్భుతమైన పద్ధతులలో నిర్మింపబడుతూ ఉన్నాయి. మనం గనుక అలాంటి పద్ధతులను అవలంబించగల్గితే చాలా అద్భుతంగా వుంటుంది. ప్రతిదీ యాంత్రికపద్ధతిలో కొనసాగుతున్నవి. భవననిర్మాణ ప్రదేశాలలో చాలా క్రేన్లు ఉన్నాయి. భవన నిర్మాణం ప్రత్యేకంగా చాలా త్వరితగతిని కొనసాగుతున్నది.

మాస్కో నుండి మేము ఇతర ప్రాంతాల పర్యటనకు బయలుదేరేటప్పుడు ఒక భవనం మొదటి అంతస్తు అయింది. 11 రోజుల తర్వాత మేం తిరిగి వచ్చేసరికి, ఆయిదో అంతస్తు పూర్తిగావచ్చింది. ఇంకా ఉదాహరణ చెప్పాలంటే, మేం బయలుదేరేటప్పుడు ఖాళీగా ఉన్న స్థలంలో భవనం ఒకటి పూర్తిగా [illegible] అత్యద్భుతమైన వేగంతో భవన నిర్మాణం కొనసాగుతూ వుంది.

మార్దంగికుడు

— వై. కొలయ్య

విశాలాంధ్ర

మనలో కలిగే మానసిక మార్పుల రహస్యం

ప్రొఫెసర్ పి. కె. అనోకిన్.

[సోవియట్ వైద్య శాస్త్ర అకాడమీ సభ్యుడు]

మానవునిలో కలిగే ఆనందం, భయం, విచారం, నిరుత్సాహం మొదలైన మానసిక మార్పులు మెదడులోని సున్నితమైన కణాలలో సంభవించే రసాయనిక మార్పుల ఫలితంగా కలుగుతాయని మెదడుకు సంబంధించిన భౌతిక శాస్త్రంలో ఇటీవల జరిగిన పరిశోధనలు తెలుపుతున్నాయి. కనుక వాటిని వైద్యం ద్వారా కంట్రోలు చేయడం సాధ్యం అవుతుంది.

మన మెదడు రెండు భాగాలుగా వుంటుంది. ఒకటి, సబ్ కార్టెక్స్. ఇది మనలో కలిగే ఉద్వేగాలను కంట్రోలు చేస్తూ వుంటుంది. రెండవది కార్టెక్స్. ఇది నరాల కార్యకలాపాలను కంట్రోలు చేస్తూ వుంటుంది. ఈ రెండింటికీ మధ్యవున్న సంబంధాన్ని స్పష్టంగా తెలుసుకోడానికి, విద్యుదణు శాస్త్రం మనకి అవకాశం కల్గించింది.

మీరొక చీకటి గదిలోకి వెళ్ళారనుకోండి. అకస్మాత్తుగా ఎవరో లైటు వేశారనుకోండి, మీ ముందు గోడమీద రకరకాల చిత్ర పటాలు కనిపించాయనుకోండి. ఆ చిత్రపటాలన్నీ ఆ దీపంవలనే సృష్టింపబడ్డాయని అనలేముగదా! కాని ఆ చిత్రపటాలను చూసి ఆనందించే అవకాశాన్ని మాత్రం ఆ దీపం కలుగజేసింది. మెదడులో సబ్ కార్టెక్స్ విషయం కూడా అంతే. కార్టెక్స్ లో ప్రేరణల రేఖా చిత్రాలు అనేకం వాటిని పునర్జీవింపజేయడం ద్వారా మన జీవితంలో చూసే ప్రతిబింబాలను, అభిప్రాయాలను కలుగజేస్తుంది.

అయితే ఇది ఎలా జరుగుతోంది?

మనిషిలోని వివిధ జ్ఞానేంద్రియాల నుంచి వచ్చే ప్రేరణలు, సబ్ కార్టెక్స్ లో ఏదో ఒక భాగంలో సంచలనం కలిగిస్తాయి. అందుచేత దానిలోని కణాలు నిరంతరం సంచలితమౌతుంటాయి. అక్కడినుంచి ఈ ప్రేరణ కార్టెక్స్ కి వ్యాపిస్తుంది. అంటే కార్టెక్స్ లో రూపొందే మన సత్ప్రమాణాన్ని సబ్ కార్టెక్స్ యొక్క శక్తిని వినియోగించుకొంటున్నాయి. యదార్థానికి ఏమి జరుగుతోందంటే, సబ్ కార్టెక్స్ యొక్క నాడీ కేంద్రం, తన శక్తి ద్వారా కార్టెక్స్ యొక్క కణాల సమైక్యతను నిలబెడుతోంది. అందుచేత, ఆ నాడీ కేంద్రాన్ని పనిచేయకుండా ఆపగల్గినగాని, లేక చురుకుగా పనిచేయించగల్గినగాని అయిన రసాయనిక పదార్థాలు కనుక మనం తెలుసుకుంటే, మనిషిలో కలిగే మానసిక మార్పులను

(మిగతా 4 వ పేజీలో)

ఏజెంట్లు కావలెను

1964 క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. చాల చౌకయైన రేట్లు. అందమైన డిజైన్లు.

మాస్కో చలనచిత్రోత్సవం ఒక్కో సంవత్సరం గడచినకొలదీ ప్రజాదరణ పొందుతున్నదని ఆయన అన్నారు. రెండేళ్ళ క్రితం ఈ ఉత్సవంలో 44 దేశాలు పాల్గొనగా, ఈ సంవత్సరం 63 దేశాలు పాల్గొంటున్నాయని అన్నారు. ఇదివరలో చలనచిత్రకళలో అంతగా ఎరుగని దేశాలైన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలనుండి కూడా ఈ ఉత్సవాల్లో కొన్ని దేశాలు పాల్గొంటున్నాయని అన్నారు.

"మానవకోటి పురోగతికోసం ఉత్తేజకరమైన ఆశయాలకోసం మానవాళిని నడిపించడం ఫిలిమ్ పరిశ్రమ కార్యకర్తల విధి" అని కోసిగిన్ అన్నారు. హేతువాదంతో, సౌందర్య భావనతో ప్రజల హృదయం దోచుకోవడం వారి ధర్మం అన్నారు. అన్ని దేశాలలోనూ సినిమా చాలా కళాత్మకమైనదనీ, ప్రజల మంచికోసం ఫిలిం నిర్మాతలు చేయగల్గింది చాలా వుందని అన్నారు.

తర్వాత ఉత్తమ చిత్ర నిర్ణేతలను పరిచయం చేశారు. ఈ జ్యూరీ సంఘంలోను భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు సత్యజిత్ రాయ్ ఉన్నారు.

క్రుశ్చేవ్ సందేశం

తర్వాత సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ సందేశాన్ని కోసిగిన్ చదివారు.

మన కాలంలోని అభ్యుదయ భావాలను వాస్తవికంగాను గాఢంగాను చిత్రించే ఫిల్ములు సోవియట్ ప్రేక్షకులకు నచ్చుతాయనీ, అలాంటివాటికి తమ కృతజ్ఞత తెలియజేస్తానని క్రుశ్చేవ్ అన్నారు. అలాంటి ఫిల్ములలో మానవత, ప్రజా సంక్షేమ భావం నిండి ఉండాలన్నారు. ప్రజల నైతిక మేధా సౌందర్యాన్ని నొక్కిచెబుతూ, అది నిత్యజీవితంలోను గానివారి పాత్రల ద్వారా మన కాలంలో ఎదుర్కొంటున్న అత్యంత ఆవశ్యక సమస్యలను చిత్రించేవిగా ఫిల్ములు ఉండాలని క్రుశ్చేవ్ అన్నారు.

తర్వాత మాస్కోలోవున్న సోవియట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు వాసిలీ ప్రొముస్లొవ్ అతిథులకు అభినందనలను తెలియజేశారు.

కోసిగిన్ చలనచిత్రోత్సవాన్ని ప్రారంభం కాగానే సోవియట్ జాతీయ గీతాలాపనతో చలనచిత్ర ప్రదర్శన ప్రారంభమైంది.

చలనచిత్రోత్సవ పోటీ "వాలంటీన్ పరిచయం చేసుకోండి" అన్న సోవియట్ చిత్రంతో ప్రారంభమయింది. సోవియట్ సాహిత్యంలో ఇటీవల ప్రజాదరణ పొందిన కోచెత్ నవల ఆధారంగా ఈ చిత్రం తీయబడింది.

ఇది గాస్ పెన్ లెన్ వద్ద పనిచేసే ఇంజనీర్ల, కార్మికుల జీవితాన్ని చిత్రించుకుంది.

ఇదిగాక "[illegible]" అనే చిత్రాన్ని కూడా సోవియట్ పోటీకి ప్రదర్శించబోతుంది. ఇది గాక మూడు హాస్యచిత్రాలు కూడా పోటీలో ప్రదర్శించబడుతుంది.

ఈ చలన చిత్రోత్సవ సందర్భంగా మాస్కోలో యావత్తు పెద్ద సినిమా హాల్సులో పోలిష్ చిత్రం "ప్రేమించబడటం ఎలా", హిందీ చిత్రం "ఒక రోజూ ఒక గంటా", జపాను చిత్రం "[illegible]" ప్రదర్శించబడ్డాయి.

8వ తేదీన హాస్య చిత్రాల పోటీ ప్రారంభమయింది.

ఈ పోటీలో 20 దేశాలు పాల్గొంటున్నాయి. ఇందులో ఉత్తమ చిత్రానికి బంగారు బహుమతి లభిస్తుంది. మంచి వార్తా చిత్రానికి, బాలల చిత్రానికి, కార్టూన్ చిత్రానికి నాలుగు బహుమతులుంటాయి.

ఫిలిమ్ డైరెక్టర్ అలెగ్జాండర్ జ్గూరిడి ఈ పోటీ ప్రారంభోత్సవంలో జడ్జీలను పరిచయం చేశారు.

"మన్ని చరిత్ర" అనే క్యూబా చిత్రంతో ఈ పోటీ ప్రారంభమైంది. క్యూబాలో నియంతృత్వాన్ని నిర్మూలించడం, క్యూబా రిపబ్లిక్ జీవితం, అది సాగించే కృషి, పోరాటాలు ఈ ఫిల్ములో చిత్రించబడ్డాయి. యువ దర్శకుడు ఆక్టావియో గోమెజ్ దీనికి దర్శకత్వం వహించాడు. ప్రేక్షకులు దీనికి బాగా స్వాగతం పలికారు. జపాను ఫిలిమ్ 'మొగ్గలు' అనే స్వల్ప పిల్లల విద్యాచిత్రంకూడా ప్రజలమన్ననలను పొందింది.

రెండు రోజుల ఫిన్‌లాండ్, ఇరాన్, డెన్మార్క్ కథాచిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

ఫిన్‌లాండ్ ప్రదర్శించిన "పిల్లలు" అనే చిత్రం రెండవ ప్రపంచ యుద్ధకాలంలోని పిల్లల గుణాలు ఎలా రూపొందుతాయో చూపబడింది. "ఒడ్డున నిరీక్షణ" అనే ఇరాన్ చిత్రం చేపలు పట్టేవారి కష్టభూయిష్ట జీవితం తెలియజేసింది. డేనిష్ ఫిలిమ్ "మంచి కుటుంబం" 18వ శతాబ్దం చివరిగాను 19వ శతాబ్దం ప్రారంభంలోను వున్న ఒక ధనిక నావ నిర్మాత జీవితం తెలియజేసే 'కామెడీ' చిత్రం.

భారత చిత్ర ప్రదర్శనం

తొమ్మిదవ తేదీన భారత దేశం, క్యూబా, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ల కథా చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

"సాత్ పాకే బంధా" (వివాహబంధం) అన్న బెంగాలీ ఫిల్మును ప్రేక్షకులు బాగా మెచ్చుకున్నారు.

ఇద్దరు ఉపాధ్యాయుల విఫల వివాహం ఈ చిత్రంలో చూపబడింది. అజయ్ కార్ ఈ చిత్రానికి దర్శకుడు. గాఢమైన మనస్తత్వ చిత్రణ ఇందులో వుంది. పాత్రల స్వభావ విశదీకరణ, మానవుని ప్రేమ ఇందులో బాగా చిత్రించబడ్డాయి.

సుచిత్రాసేన్, సౌమిత్ర ఛటర్జీ మొదలగువారి నటనను మాస్కో ఫిల్మ్ విమర్శకులు మెచ్చుకున్నారు. హేమంతకుమార్ ముఖర్జీ సంగీతం, ఈ చిత్రం ఉత్కృష్ట వాతావరణానికి సహాయపడిందన్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ "సలాదిన్" అనే కలర్ ఫిలిమ్ ప్రదర్శించింది. మధ్య శతాబ్దాలనాటి చరిత్రకు సంబంధించిన చిత్రం ఇది. సుల్తాన్ సలాదిన్ నాయకత్వాన అరబ్బు ప్రజ సాగించిన పోరాటాన్ని ఈ చిత్రం చూపుతుంది.

తొమ్మిదవ తేదీన బల్గేరియా, యుగొస్లావియాల రెండు హాస్య చిత్రాలు ప్రదర్శించాయి.

చైనా బహిష్కరణ

మాస్కోలో జరుగుతున్న మూడవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాన్ని చైనా బహిష్కరించింది. అంతకు ముందు ఒక కథా చిత్రాన్ని, ఒక వార్తా చిత్రాన్ని చైనా ఈ ఉత్సవంలో ప్రదర్శించ దలచుకొంది.

మాస్కో చలన చిత్రోత్సవానికి మహామంత్రి తిమ్మరుసు

గౌతమి పిక్చర్సువారి "మహామంత్రి తిమ్మరుసు"ను మాస్కో చలనచిత్రోత్సవానికి పంపారు. దీనికి మనదేశంలో రాష్ట్రపతి రజతపతకం లభించింది.

16 వేల అడుగుల యీ చిత్రాన్ని 9,000 అడుగులకు కుదించారు. ఎంపిక పాటల్లో నాల్గింటిని తగ్గించారు. ఈ చిత్రానికి దర్శకుడు శ్రీ కె. కామేశ్వరరావు, కళాదర్శకుడు శ్రీ గోఖలే, సంగీత దర్శకుడు శ్రీ పెండ్యాల.

ఈ చిత్రాన్ని కుదించకముందు రాష్ట్రపతికి ఢిల్లీలో ప్రత్యేకంగా చూపించారు. ఇప్పుడు మాస్కోలో ప్రదర్శింపబడే ఫిల్ముకు బహుశా సోవియట్ ప్రభుత్వం తమ వివిధ ప్రాంతాలలో ప్రసరింపజేయవచ్చు.

ఈ నెల 19వ తేదీన విడుదల కానున్న వాసవీవారి "అనుబంధాలు" లో జగ్గయ్య, కృష్ణకుమారి.

సోవియట్ గ్రామసీమలలో సినిమాలు

వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే వ్యక్తికి సినిమాలన్నా టెలివిజన్నా ఇకమీదట ఒక వింతను కలిగించేవి ఏమీ కావు. గ్రామసీమలలో నివసిస్తున్న లక్షలాది ప్రజలు నిత్యం టెలివిజన్ కార్యక్రమాలు చూసి ఆనందిస్తున్నారు.

సోవియట్ ఫిల్ము స్టూడియోలు ఏటా 137 కథా చిత్రాలను నిర్మిస్తున్నాయి. మరో 500 చిత్రాలను విదేశాలనుండి దిగుమతి చేసుకుంటాయి. ఈ చిత్రాలన్నిటినీ చూసేది ఒక పట్టణవాసులే కాదు. వీటిని గ్రామాలలో వున్న 97,000 ప్రొజెక్టర్లు ప్రదర్శిస్తున్నాయి. వీటికి 21,000 సంచార ప్రొజెక్టర్లు.

అటు ఉత్తరాన వున్న ధ్రువప్రాంత జింకల కాపరులూ, యిటు మధ్య ఆసియాలో నివసిస్తున్న పశు కాపరులూ ఈ సినిమాలను చూడగలుగుతున్నారు. వ్యవసాయ క్షేత్రాలలోనూ, పశుపాలక క్షేత్రాలలోనూ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలన్నిటిలోనూ, ప్రభుత్వ క్షేత్రాలలోనూ ఈ చిత్రాలు ప్రదర్శింపబడుతున్నాయి.

ఈ చలన చిత్రాలను ప్రతి గ్రామీణ జనపదాలకు ఎలా అందించడమా అన్న సమస్య పది సంవత్సరాల క్రితం తలయెత్తింది. కాని యీనాడు ఆ సమస్య ఆచరణలో ఎప్పుడో పరిష్కరించబడిందనవచ్చు. అంటే ఎక్కడైతే ప్రజలు క్రమంగా సినిమాలను చూస్తున్నారన్న మాట. గ్రామాలలోని సినిమా హాలులు పట్టణాలలోని సినిమా థియేటర్లకు ఏమీ తీసిపోవు. ఈ సినిమా హాళ్ళ కొరకు చక్కని కట్టడాలను, విధిగా క్రొత్త భవనాలను కట్టియిచ్చారు. ప్రతిష్ఠాత్మకమైన భవనానికి ప్రతి సాంస్కృతిక భవనానికి ప్రకటనలు చేసుకొనే సొంత స్థానాలు వున్నాయి. పట్టణ సినిమాథియేటర్లకుండే వసతులకి గ్రామాల్లోని సినిమా హాళ్ళ వసతులకి ఏమీ తేడా ఉండదు. క్రొత్తగా విడుదలైన చిత్రాలను మాస్కో నగరంలోనూ, రిపబ్లిక్కుల రాజధానీ నగరాలలోనూ, ప్రాంతీయ కేంద్రాలలోనూ, గ్రామ ప్రాంతాలలోనూ ఏక కాలంలో ప్రదర్శిస్తారు.

సోవియట్ యూనియన్ [illegible] బహుళ జాతుల సమాజం. ఈ జాతుల కొరకు స్థానిక ఫిల్ము స్టూడియోలలో చిత్రాలను నిర్మిస్తారు. ఈ స్టూడియోలు రష్యన్ చిత్రాలనీ, విదేశీ చిత్రాలనీ తమ స్వభాషలలోకి డబ్ చేసుకుంటాయి. జాతీయ చిత్రాలు ఏయే రిపబ్లిక్కులలో నిర్మాణమౌతాయో ఆ యా రిపబ్లిక్కులలో అవి సర్వసాధారణంగా ప్రజాదరణ పొందుతాయి.

రచయిత ఇంద్రిబఝోర్‌కిన్ ఇలా అన్నారు. "ఒకసారి ఒక పల్లెటూళ్ళో సినిమా చూడడం సంభవించింది. దగ్‌స్తాన్ ప్రాంతపు దచెనో-ఇవ్కన్ సమిష్టి వ్యవసాయదారులు తమ ప్రాంతాన్ని షూట్ చేసిన సినిమాను చూశారు. ఆ చిత్రాన్ని వరుసగా నాలుగురోజులు ప్రదర్శించమని ఆపరేటర్‌ని అడిగారు. ప్రతి రాత్రి ప్రేక్షకులు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. వారిలో కొంతమంది ఆ చిత్రాన్ని పదే పదే చూశారు.

పల్లెలు అధికంగా సినిమాలకు వస్తున్నారూ అంటే టిక్కెట్ల ధర తక్కువగా ఉండడం ఒక కారణం కావచ్చు. పెద్దవారి టిక్కెట్టు 20 కోపెక్కులకు మించదు. (ఒక సిగరెట్టు పెట్టె ధర) పిల్లల టిక్కెట్టు 5 కోపెక్కులు. అంతేకాకుండా ప్రతి చిత్రంతో పాటు వార్తా చిత్రాలూ, డాక్యుమెంటరీ చిత్రాలూ, ప్రత్యేక వ్యవసాయ క్షేత్ర వార్తా చిత్రాలనూ చూపుతారు.

సోవియట్ యూనియన్‌లో ఫిల్ము డిస్ట్రిబ్యూషన్ వ్యవహారం ప్రభుత్వపరంగా వుంటుంది. దూరంగా ఎక్కడో మూలల్లో వున్న ప్రాంతాలనుకూడా నిర్లక్ష్యం చేయడం

లిదియా షతులీన

జరగదు. నిత్యం సినిమాలను ప్రదర్శించే పని ఏవియేషన్ శాఖ వారిపై వుంటుంది. ఉదాహరణకి. వొలోగ్డా జిల్లా పెత్రొపావ్‌లొవ్‌స్క్ సంచార ప్రొజెక్టర్ల ప్రాంతీయ కేంద్రం. దానికి వెయ్యి కిలోమీటర దూరంలో వుంది. విమానాలు క్రొత్త ఫిల్ములను విమానాలలో తీసుకువచ్చి, ఆ జిల్లాలోని 16 గ్రామాలలో నిత్యం ప్రదర్శిస్తారు.

ఇటీవల క్లబ్బుల్లోనూ, సాంస్కృతిక భవనాలలోనూ వున్న మామూలు వెండి తెరలను మార్చి వైడ్ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వైడ్ స్క్రీన్ సంచాలక దళాలు అప్పుడే పని ప్రారంభించాయి. రష్యన్ ఫెడరేషన్, ఉక్రెయిన్, ఆర్మీనియా తదితర రిపబ్లిక్కులలోని పల్లెప్రాంతాలన్నీ వైడ్ స్క్రీన్ చిత్రాలను చూస్తున్నాయి. ఉక్రెయిన్‌లో సంచాలక సినీ-పనోరమా థియేటర్ కూడా వుంది.

చిత్రాల విస్తరణ ఏ నిరోధమూ లేకుండా విజయవంతంగా సాగుతోంది. వ్యవసాయరంగంలో అనుభవశాస్త్రీయమైన పోకడలూ, ముందంజ వేస్తున్న క్రొత్త విధానాలనూ చూపే అనేక చిత్రాలను మాస్కో స్టూడియోలు ఏటా నిర్మిస్తున్నాయి. ఇలాంటి చిత్రాలను ఎక్కువగా ప్రదర్శించే ప్రొజెక్టర్లతో వ్యవసాయ క్షేత్రాలలో ఉచితంగా చూపుతున్నారు.

ప్రత్యేక సినీ-లెక్చరు బృందాలు అనేకంగా పల్లె ప్రాంతాలలో పని చేస్తున్నాయి. అక్కడ వ్యవసాయవేత్తలూ పశువైద్యులూ, ఇంజనీర్ ఆగ్రోనమిస్టులూ, ట్రాక్టర్ డ్రైవర్లూ సినిమాలు ప్రదర్శించే ప్రత్యక్షంగా వ్యాఖ్యానాలిస్తుంటారు.

జగపతి పిక్చర్సువారి మూడవ చిత్ర ప్రారంభోత్సవం ఇటీవల హైదరాబాద్ సారథీ స్టూడియోలో జరిగినప్పటి దృశ్యం. ఇందులో నాయికానాయకులుగా నటించనున్న బి. సరోజాదేవి, ఎ. నాగేశ్వరరావులను, కెమెరా స్విచ్ ఆన్ చేసిన శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు, క్లాప్ కొట్టిన శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు (నవయుగ), చిత్ర నిర్మాత శ్రీ రాజేంద్ర ప్రసాద్‌లను చూడవచ్చు.

"శకుంతల"

తెలుగులో "శకుంతల" చిత్రం తీయటానికి ఏర్పాటు జరుగుతున్నట్లు తెలిసింది.

ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన క్రొత్త చిత్రాల జాబితాలో కొన్ని చిత్రాలివి.

నాగార్జున వారి "శకుంతల", రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్సు వారి "[illegible]", అశ్వినీవారి "శ్రీకృష్ణ సత్యభామ", కాళికా ఫిలిమ్సువారి "సతీ నర్మద", విశ్వశాంతి వారి "నేరం-శిక్ష", సుజాత చిత్రవారి "గౌతమ బుద్ధ" తదితరములు.

ఈ క్రింది చిత్రాలు కొంచెం ఇటూ అటూగా త్వరలో విడుదల కానున్నవి.

రాజలక్ష్మీవారి "బందిపోటు" వి. వి. పి. వారి "పునర్జన్మ", సాధనవారి "తోబుట్టువులు", బాబూ మూవీస్ వారి "మూగ మనసులు", శంభుఫిలిమ్సు వారి "పూజా ఫలం" కౌశల్యా వారి "మంచి రోజులు వస్తాయి"

"దేవసుందరి"లో జానకి

దేవసుందరి

గొప్ప గొప్ప సెట్టింగులతో కర్ణాటక శాస్త్రీయ సంప్రదాయ సంగీతంతో హాయిగా పాటలు కలిగిన "దేవసుందరి" చిత్రాన్ని జూలై 4వ తేదీన విజయవాడ లక్ష్మీ టాకీస్‌లో అపరాజితా ఫిలిమ్సువారు పత్రికా ప్రతినిధులకు ప్రివ్యూ యిచ్చారు.

మానవుల శక్తి సామర్థ్యాలు, సంగీత గానాది విద్యల విషయం ఒకనాడు అమరావతిలో చర్చకు వస్తుంది. కంభపాలుడు (కాంతారావు) మానవులను నిరసిస్తాడు. దాన్ని ఇంద్రుడు సరికాదంటాడు.

విషయ పరిశీలనకు కంభపాలుడు భూలోకానికి రాగా, మార్తాండ రాజు కుమార్తె దేవసుందరి (జానకి) సంగీతంవిని ఆమెను చూడటం తటస్థించింది. ఆ ప్రథమ దర్శనం పరస్పర ప్రేమగా మారింది.

మగధ చక్రవర్తి కుమారుడు ప్రతాపుడు (రాజనాల) దేవసుందరిని వివాహం చేసుకోవాలని చాల ప్రయత్నించాడు. మార్తాండుడు తన సామంతుడు కదా అని ఇందుకు నిర్బంధిస్తాడు యుద్ధానికి దాడి వెడలి వచ్చాడు.

ప్రతాపుని దౌష్ట్యానికి గురైన దేవసుందరి పాతివ్రత్యం వలభద్రకు కలిగిన వైరాగ్యాన్ని తొలగించి, కంభపాలుణ్ణి వివాహమాడుతుంది. దేవసుందరితో జరిగిన యుద్ధంలో ఓడిపోయిన ప్రతాపుడు పశ్చాత్తాపం పొందాడు.

ఇంకా లక్ష్మీకాంతం, శివరావు, ఎం. వి. [illegible], బాలకృష్ణ, సీత, [illegible], లీలావతి, సరస్వతి మున్నగువారు నటించారు.

మాటలు, పాటలు, శ్రీ శ్రీ, నిర్మాత ఎం. హెచ్. ఎం. మునాస్, సంగీతం: సి. ఎస్. పాండురంగం. విడుదల అపరాజిత.

ఈ చిత్రం త్వరలోనే విడుదల కాబడుతుంది.

"ఆవేదన"

కృష్ణకుమారి, కాంతారావు, రాజసులోచన, రేలంగి, గిరిజ, కె. వి. ఎస్. శర్మ మొదలగువారితో కనక దుర్గా ఫిలిమ్సువారు తీస్తున్న చిత్రానికి "ఆవేదన" అని పేరు పెట్టినట్లు తెలుస్తున్నది. సంగీతం: ఘంటసాల, దర్శకుడు: గోపీనాథ్.

"బందిపోటు"

శ్రీ బి. విఠలాచార్య దర్శకత్వం క్రింద తెలుగు, కన్నడ భాషలలో నిర్మిస్తున్న "బందిపోటు" చిత్రం ఆగస్టులో విడుదల కావచ్చును. తెలుగు ప్రతిలో రామారావు, కృష్ణకుమారి, రేలంగి, రాజనాల, మిక్కిలినేని, గిరిజ, మీనాకుమారి నటిస్తున్నారు.

సంభాషణలు: మహారథి, పాటలు: దాశరథి, నారాయణరెడ్డి, [illegible], సంగీతం: ఘంటసాల, ఛాయ: రవికాంత నగాయిచ్.

కన్నడప్రతి ("వీర కేసరి")లో రాజకుమార్, ఉదయకుమార్, లీలావతి, ఇం. వి. సరోజ, ఆర్. నాగేంద్రరావు మున్నగువారు నటిస్తున్నారు.

రెండు భాషలలోను ఈ చిత్రం ఆగస్టు 9న విడుదల కావచ్చును.

స్వీకారం

అంతర్జాతీయ పరిస్థితి: ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం
వెల: 25 న. పై.

◆ ◆ ◆

ప్రపంచ కమ్యూనిస్టు కార్మిక పార్టీల ప్రతినిధుల మహాసభ ప్రకటన
వెల: 25 న. పై.

◆ ◆ ◆

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి తీర్మానాలు
వెల: 25 న. పై.

◆ ◆ ◆

కామ్రేడ్ టోగ్లియాటికి, మాకు మధ్య విభేదాలపై మరికొంత వివరణ
వెల: రు 1.25

◆ ◆ ◆

జాతీయ ప్రజాస్వామ్య వ్యవస్థ
వెల: 40 న. పై.

◆ ◆ ◆

సోవియట్, చైనా కమ్యూనిస్టుపార్టీల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు
వెల: 25 న. పై.

◆ ◆ ◆

1963-64 లో కేంద్రప్రభుత్వ పన్నులు
రచయిత: శ్రీ వై. వి. కృష్ణారావు
వెల: 10 న. పై.

పై పుస్తకాలన్నిటికీ
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ-4

◆ ◆ ◆

మల్లెపందిరి
రచన: ఉమశ్రీ
వెల: రు 2.25
ప్రచురణ: ఆంధ్ర విశ్వసాహితి, 208 బోయిగూడ, సికింద్రాబాద్.

★

ఆనంద బాష్పాలు
రచయిత: శ్రీ పి. వి. రత్నం
వెల: రు 3
ప్రతులకు: ప్రసాద్ పబ్లికేషన్స్, ఏలూరు.

★

స్టోరీ ఆఫ్ గ్రూప్ స్పేస్ ఫ్లైట్
(ఇంగ్లీషు)
వెల రు. 2 లు
ప్రతులకు: సోవియట్ లాండ్ బుక్లెట్స్, న్యూఢిల్లీ.

వడగళ్లు
(కథల సంపుటి)
రచయిత: కె. పి. వి. సుబ్బారావు
వెల రెండు రూపాయలు. ప్రతులకు: మహోదయ పబ్లిషర్స్-తెనాలి.

విద్రోహం (నాటకం)
రచయిత: శ్రీ బి. గోపయ్య
వెల రు. 2.00
ప్రతులకు: బి. రాఘవయ్య, రాఘవ విలాస్, [illegible], నల్లగొండపోస్టు.

* * *

జాబిల్లి
(పిల్లల మాసపత్రిక) [illegible]
రామకోలానంద సంఘం, అనకాపల్లి

కదంబరామాయణం
(పద్యకావ్యం)
రచన: వివిధరచయితలు
తెలుగుసాహితీ సమితి, మచిలీపట్నం.

◆ ◆ ◆

రసరత్న సముచ్చయము
(ఉత్తర ఖండము)
రచన: వాగ్భటాచార్య
అనువాదకులు:
పండిత ఇందరంటి వెంకటేశ్వర శర్మ
వెల: రు. 10 లు.

◆ ◆ ◆

సిద్ధ వైద్య యోగ మంజరి
వెల: మూడు రూపాయలు
ప్రతులకు: ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కోఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్, అడయార్, మద్రాసు 20.

◆ ◆ ◆

వీరబ్రహ్మం
రచయిత: శ్రీ [illegible] ప్రభాకరశర్మ
వెల. 0 నయాపైసలు
ప్రతులకు: రచయిత పేర, [illegible]
విశాఖపట్నం జిల్లాకు వ్రాయాలి

రాజలక్ష్మి పిక్చర్సువారి 'బందిపోటు'లో కృష్ణకుమారి

పారిశ్రామిక సంబంధాలు తృప్తికరంగా లేవని శ్రీ నందా ఒప్పుకోలు

కార్మిక మహాసభలో ప్రసంగం

న్యూఢిల్లీ, జూలై 8

పారిశ్రామిక సంబంధాలలో ఉండ వలసిన శాంతియుత వాతావరణంలో కొంత 'వెనకడుగు' ఇటీవల వ్యక్తమౌతున్నదని, ఈలోపాన్ని అధిగమించి, అత్యవసరపరిస్థితుల్లోని మొదటి రోజులలో వలెనే ఉత్సాహంతో పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అమలు జరపాలని 21 వ భారత కార్మిక మహాసభ కధ్యక్షత వహిస్తూ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా ఇక్కడ ప్రసంగించారు.

తన ప్రసంగంలో నందా ఇంకా ఇలా అన్నారు:

"చైనా ప్రమాదం ఇంకా తీవ్రంగానే ఉన్నది కనుక, పారిశ్రామిక శాంతిని కాపాడటం మినహా మరో మార్గమేలేదు."

నిర్బంధ పొదుపు పథకంపై ప్రసంగిస్తూ శ్రీ నందా ఇలా అన్నారు:

"కార్మిక సంఘాలు ఈ పథకాన్ని వ్యతిరేకించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. "వనరుల సేకరణకు ఇది చాలా ఉపయోగకరమైన పద్ధతి. అయితే ఈ పథకంలో కొన్ని సవరణలు చేసి, పథకాన్ని ఇంకా అభివృద్ధి చేయటానికి వీలుంటే మా పరిశీలించవచ్చు.

"ధరలు పెరగటం, ముఖ్యంగా బియ్యం ధరలు పెరగటం చాలా ఆందోళనకరం. వ్యాపార వర్గాలు లాభాపేక్షను తమకుతామె అదుపులో పెట్టుకోకపోతే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని కంట్రోళ్ళ పద్ధతి ద్వారా ధాన్యం పంపకం చేయవలసి ఉంటుంది.

"ఆహారమంత్రికూడా ఈవిషయమై ఇటీవల ఒక హెచ్చరిక చేశారు. వ్యాపారులపై నిబంధనలువిధించటం నాకంత సంతోషప్రదం కాదు. అయినా ఆపరిస్థితి తప్పనిసరి కావచ్చు. కంట్రోళ్ళు ఏర్పడితే వాటిని అమలు ప్రదంచేయటానికి ప్రజలు, ముఖ్యంగా కార్మికవర్గం చొరవ ప్రదర్శించవలసి ఉంటుంది అని శ్రీ నందా అన్నారు.

వినియోగదారుల సహకార సంఘాల ప్రధాన్యంపై మాట్లాడుతూ నందా ఇలా అన్నారు: "సంఘ వ్యతిరేక శక్తుల దోపిడీనుండి రక్షణకు ఈ సంఘాలు ఎంతో అవసరం. వీటి ద్వారా ధరల పెరుగుదలను నిరోధించాలి. అదనంగా సహకార సంఘాల స్థాపన విషయమై కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇందుకు జరిగే కృషిలో యజమానులు, కార్మిక సంఘాలు ఉత్సాహంతో పాల్గొని జయప్రదం చేయాలి" అని శ్రీ నందా అన్నారు.

నవంబరు పారిశ్రామిక తీర్మానం అనంతరం పరిస్థితిలో చాలా పెద్ద మార్పు వచ్చింది. కార్మిక వివాదాలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. కాని మార్చినుండి తిరిగి పరిస్థితులు మారాయి. కార్మిక వివాదాలు పెరిగాయి. పని ఆపుచేయటము నేది తరుచుగా జరగటం ప్రారంభం అయ్యింది. పారిశ్రామిక శాంతి తీర్మానం ఉల్లంఘన ఎక్కువయింది. యజమానులు పారిశ్రామిక తీర్మానంలో పేర్కొన్న అంశాలను పాటించటంలేదని కార్మికులు అభియోగాలు చేయటం ప్రారంభం అయ్యింది. పారిశ్రామిక శాంతి తీర్మానంలో పేర్కొన్నట్లు కార్మిక వివాదాలను, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి యజమానులు ఇష్టపడటంలేదని వీరు ఆరోపణ ప్రారంభించారు.

ఏమయినా పారిశ్రామిక తీర్మానం ఆమోదం పొందక పూర్వంవున్నంత అధ్వాన్నంగా నేటి పరిస్థితులులేవు.

చిట్టివలస జూట్ మిల్లులో కార్మికుల ఆందోళన

పనివారిపై సూపర్వైజర్ అత్యాచారాలు

చిట్టివలస, జూలై 12

యజమానులు అక్రమంగా తొలగించిన స్థానిక జూట్ మిల్ కార్మిక సంఘ కార్యకర్తలు శ్రీయుతులు పెనింటిల రాములు, కొయ్యాన ఎర్రయ్య, చిటిపొట్టయ్యలను తిరిగి పనిలోనికి తీసుకోవాలనీ, మిలులో కాంగ్రెసు - కమ్యూనిస్టుపార్టీల అనుయాయులైన కార్మికులమధ్య తగాదా లెప్పగొడుతున్న యజమానుల వైఖరిని నిరసిస్తూ, మూడు వేలమంది కార్మికుల సంతకాలతో ఒక మహజరును యీ వారం రాష్ట్ర లేబర్ కమిషనర్ కు, జూట్ మిల్లుపై అధికారులకు పంపారు.

ఈ మహజరులో, మిలులోని ఒక సూపర్వైజర్ ఆర్. కె. సింగ్ కార్మికులపై సాగిస్తున్న అత్యాచారాలను పేర్కొంటూ, యితను యిటీవల ఒక కార్మికుని [illegible] కొట్టిన ఒక ఉదంతాన్ని ప్రత్యేకించి పేర్కొన్నారు.

పరిస్థితి తీవ్రతను తెలియ చేస్తూ యూనియన్ తరఫున పై అధికారులకు ఒక తంతి నిచ్చారు. యజమానులు, కార్మిక యూనియన్ ప్రదర్శిస్తున్న సహకార వైఖరిని పరిగణించి, యీ కార్యకర్తలను యీ నెల 15 వ తేదీ లోపుగా పనిలోకి తీసుకోకపోతే కార్మికులు సమ్మెకు దిగవలసి వస్తుందని హెచ్చ

సింగపూర్ జైలులో దొమ్మీ

జైలు అధికారి మరణం

సింగపూర్ జూలై 12

సింగపూర్ లోని పౌలో సెబాంగ్ దీవిజైలులోని అయిదు వందల మంది ఖైదీలు నేడు దొమ్మీ చేశారు. జైలు అధిపతి అయిన డి. [illegible] ని కొట్టి చంపారని పోలీసు అధికారులు అంటున్నారు. మరొక వార్డర్ కూడా చనిపోయాడన్నారు. ముప్పై మంది వార్డర్లలో దెబ్బలు తినకుండా తప్పించుకున్నది ఒక్కడేనట. అనేక వందల పోలీసులను అదనంగా పంపి, దొమ్మీని అణచారని అధికారులు తెలిపారు.

ఖైదీలను తోటపనికి తీసుకువెళ్తుండగా, తోటపనికోసం యిచ్చిన సాధనాలతో వారు తిరగబడ్డారని అధికారుల కథనం.

భారత ఎలక్ట్రిక్ పంకాలకు విదేశాలలో గిరాకి

న్యూఢిల్లీ, జూలై 13

మనదేశంలో తయారైన ఇంజనీరింగ్ వస్తువులలో ఎలక్ట్రిక్ పంకాలకు విదేశాలలో మంచి మార్కెట్టు ఉన్నదని, ఇంజనీరింగ్ వస్తువుల ప్రోత్సాహక సమితి తెలియ చేసింది. భారతదేశం 1931 సంవత్సరములో 78.98 లక్షల రూపాయల విలువగల ఎలక్ట్రిక్ పంకాలనుగాని, వాటి విడిభాగాలనుగాని ఎగుమతి చేయగా 1963 సంవత్సరములో 81.1 లక్షల రూపాయల మేరకు ఎగుమతులు పెరిగాయి.

డిటెన్యూలను విడుదల చేయాలి

డిటెన్షన్ అక్రమమన్న హైకోర్టుతీర్పుదృష్ట్యా ఇందుకు ఆక్షేపణ చెప్పరాదని శ్రీ డాంగే

న్యూఢిల్లీ, జూలై 12

భారత రక్షణ చట్టంలోని డిటెన్షన్ కు సంబంధించిన నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని, పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమని, అలహాబాద్ హైకోర్టు యిచ్చిన తీర్పు దేశంలో ఎంతో వున్నత స్థాయి న్యాయశాస్త్ర నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలకు అనుగుణంగా వుందని, భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే నేడొక పత్రికా ప్రకటన చేశారు.

అలహాబాద్ హైకోర్టుయిచ్చిన యీ విస్పష్టమైన తీర్పుదృష్ట్యా, డిటెన్యూలందరినీ తక్షణం విడుదల చేయాలని కమ్యూనిస్టు పార్టీ తిరిగి మరోసారి గట్టిగా డిమాండు చేయగలదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల దేశంలో ప్రజాస్వామిక, అభివృద్ధికర శక్తులకు బలాన్ని చేకూర్చగలదని, మత వాద అభివృద్ధినిరోధక శక్తులకు ప్రతిగా ప్రజాసమీకరణకు తోడ్పడగలదనీ శ్రీ డాంగే అన్నారు.

ఆంధ్ర శాసనమండలి సమావేశం

జూలై 24 వ తేదీనుండి

హైదరాబాద్, జూలై 12

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి వర్ష సమావేశం జూలై 24 వ తేదీనుండి ప్రారంభం కాగలదని ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

ఫిలిం చిత్రాలకు ప్రభుత్వ అవార్డులు

ఎన్నికచేసే విధానంపై ఫిలింసలహా కమిటీసిఫార్సులు

మద్రాసు, జూలై 12

ప్రభుత్వ అవార్డుల బహూకరణకు ఫిలిం చిత్రాలను ఎన్నిక చేసేందుకు మూడు దొంతరల పద్ధతి నొకదానిని ఇక్కడ ఫిలిం సలహా కమిటీవారు సిఫార్సు చేశారు.

కమిటీ సమావేశానికి, కేంద్ర సమాచార, బ్రాడ్ కాస్టింగ్ శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ నూతన ఎన్నిక పద్ధతి ప్రకారం మూడు ఫిలిం నిర్మాణ కేంద్రాలైన బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ప్రతి ఒక్కచోటను గల ప్రాథమిక సెలక్షన్ కమిటీలు ఆయా భాషల స్థానిక చిత్రాలను ఆ ప్రాంతీయ కమిటీకి సిఫార్సు చేస్తాయి.

ప్రాంతీయ కమిటీలు ఈ చిత్రాలను పరిశీలించి ప్రాంతీయ అవార్డుల బహూకరణకు ప్రభుత్వానికి తమ సిఫార్సులను చేస్తాయి.

తుదిదశలో కేంద్రకమిటీవుంటుంది. అది ప్రాంతీయ కమిటీలు సిఫార్సుచేసిన చిత్రాలనన్నింటిని పరిశీలించి జాతీయ అవార్డుల బహూకరణకోసం కేంద్ర ప్రభుత్వానికి తన సిఫార్సులను చేస్తుంది.

అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాలకు భారతీయ చిత్రాలను ఎన్నిక చేసే సెలక్షన్ కమిటీలు ఎలా వుండాలనే విషయమైకూడా ఈ కమిటీ కొన్ని సిఫార్సులను చేసింది.

విజయవాడ అశోకా హోటల్లో నిరసన సమ్మె

విజయవాడ, జూలై 12

విజయవాడలోని అశోక కాఫీ హోటల్ లోని కార్మికులను యిద్దరిని అక్రమంగా తొలగించినందుకు నిరసనగా నేటి ఉదయం ఆ హోటల్ లోని కార్మికులందరు ఒక గంట నిరసన సమ్మె చేశారు.

తొలగించిన కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, ప్రావిడెంటు ఫండు చట్టాన్ని అమలుపరచాలని నినాదాలు యిచ్చారు.

తొలగించిన కార్మికులను ఇద్దరినిపనిలోకి తీసుకోవాలని లేబర్ ఆఫీసరు సలహా యిచ్చినప్పటికీ, హోటలు యజమాని నిరాకరించినందున కార్మికులు సమ్మెకు పూనుకున్నారు. తొలగించిన కార్మికులనిద్దరిని తిరిగి పనిలోకి పెట్టుకోకపోతే ప్రతిరోజూ ఒక గంట నిరసన సమ్మె చేయటానికి కూడా కార్మికులు నిశ్చయించారు. (వి. వి.)

కొలంబో, జూలై 11

సింహళ ప్రభుత్వంలో వివిధ శాఖలకు చెందిన పదిమంది ఉన్నతోద్యోగులు మధ్యప్రదేశ్ లోని భిలాయ్ లో "గ్రాస్ అకౌంటెన్సీ" లో శిక్షణ పొందటానికి త్వరలో బయలుదేరబోతున్నారు.

చైనా-పాక్ ల మధ్య విమాన సర్వీసు

అమెరికా అభ్యంతరాన్ని త్రోసిపుచ్చడానికే పాకిస్తాన్ నిర్ణయం

రావల్పిండి జూలై 12

చైనా-పాకిస్తాన్ల మధ్య రెగ్యులర్ విమాన సర్వీసును ఆ దేశాల పశ్చిమ నగరాలను కలుపుతూ ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు పాకిస్తాన్ పత్రికా సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

ఈ నూతన సర్వీసును ఏర్పాటుచేస్తే సింకియాంగ్ లోని కాష్గర్ కు, పాకిస్తాన్ లోని లాహోర్ కు మధ్య విమాన సౌకర్యం ఏర్పడుతుంది.

ఈ సందర్భంలో గిల్గిట్, స్కార్డు విమానాశ్రయాలను విస్తరింపచేసి, రావల్పిండి - పెకింగ్ ల మధ్య విమాన సర్వీసును నడపడానికి ఉపయోగించవచ్చునని ఆ సంస్థ ప్రకటించింది.

కాంటన్, షాంఘైలతో విమాన సర్వీసు నడపడానికి ఇలాగా చైనా విమాన సంస్థతో పాకిస్తాన్ అంతర్జాతీయ వైమానిక సంస్థ ఇటీవల ఒక ఒడంబడిక కుదుర్చుకున్నది.

ఇలా చైనా - పాకిస్తాన్ లు ఒప్పందం చేసుకోవడంపట్ల అమెరికా తన ఆక్షేపణను తెలియజేసింది కాని, అమెరికా అభిప్రాయాన్ని పాకిస్తాన్ ఖాతరు చేయదలచుకోలేదని తెలుస్తోంది.

దెప్స్యాంగ్ లా వద్ద చైనా సైనిక కేంద్రం

ఇప్పుడు లేదని భారత ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 12

కారకోరం రోడ్డు మీద దెప్స్యాంగ్ లా వద్ద చైనావారు ఏర్పాటుచేసిన మిలిటరీ కేంద్రం యిప్పుడు అక్కడ లేదని భారతప్రభుత్వానికి సమాచారం అందింది.

విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ అది సంచార మిలిటరీ కేంద్రం అయివుంటుందని, దానిని వారు వెనుక్కు తీసుకొని వుంటారని తాము వూహిస్తున్నట్లు తెలిపారు.

అక్కడ చైనావారు మిలిటరీ కేంద్రాన్ని నెలకొల్పలేదనీ, భారతీయ రక్షక సేనలు అక్కడ దానిని చూసినట్లు భ్రమపడి అలా తెలియజేసి వుంటారంటూ విదేశీ వార్తా పత్రికల్లో ప్రచురింపబడిన వార్తలు ఏమాత్రం నిజం కావని ప్రభుత్వ ప్రతినిధి పత్రికా ప్రతినిధులకు నేడు ఖండితంగా చెప్పారు.

చైనావారు మిలిటరీ కేంద్రాన్ని నెలకొల్పిన స్థలాన్ని తాము పరిశీలించామనీ, అక్కడ కేంద్రాన్ని నెలకొల్పిన చిహ్నాలు కూడా లేకుండా చేసి వారు వెళ్ళిపోయారని ఆయన అన్నారు. ఆ స్థలం భారత అధీనంలో వున్న భూభాగంలో వున్నట్లు చైనావారు గమనించడంవలన వెళ్ళిపోయి వుంటారన్నారు.

విద్యార్థులను పరీక్షించే విద్యుద్యంత్రం

లెనిన్ గ్రాడ్ లో వుత్పత్తి

మాస్కో, జూలై 12

పరీక్షల్లో కూర్చునే విద్యార్థుల విజ్ఞాన పరిజ్ఞానాన్ని పరీక్షించే విద్యుద్యంత్రం ఒకదానిని టీచరుల లెనిన్ గ్రాడ్ లోని సాంకేతిక కళాశాలలో రూపొందించారు.

ఈ యంత్రాన్ని పెద్ద ఎత్తున వుత్పత్తి చేయుటకు యిటీవల ప్రారంభించారని 'టాస్' వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

ఈ క్రొత్త యంత్రంపై వివిధ ప్రయోగాలు చేసి చూశారని కూడా ఆ వార్తా సంస్థ తెలిపింది.

వరంగల్ వైద్య కళాశాలవిద్యార్థులు

హైదరాబాద్ కాలేజీలలో ప్రవేశం నిరాకరణ

హైదరాబాద్, జూలై 12

వరంగల్ లో కాకతీయ వైద్యకళాశాల ప్రయివేటు సంస్థ అనే కారణంగా అందులోని 11 మంది విద్యార్థులను ఉస్మానియా మెడికల్ కాలేజీలోగాని గాంధీ మెడికల్ కాలేజీలోగాని చేరకూడదంటూ ఉస్మానియా విశ్వవిద్యాలయం సిండికేట్ తీర్మానించినట్లు యీరోజు తెలియవచ్చింది.

వరంగల్ కళాశాలనుండి 29 మంది విద్యార్థులు తమ ట్రాన్స్ఫర్ కోసం కోరగా, ప్రభుత్వం 11 మంది విద్యార్థుల దరఖాస్తులను మాత్రమే సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది.

ఈక్వేడార్ అధ్యక్షునికి పెనామాలో ఆశ్రయం

పెనామాసిటీ, జూలై 12

స్వదేశంలో సైనికాధికారుల తిరుగుబాటు ఫలితంగా స్వదేశం విడిచి వచ్చిన ఈక్వేడార్ అధ్యక్షుడు జూలియో అరోసెమెనా నిన్నరాత్రి ఇక్కడకు చేరుకున్నారు.

ఆయన కిక్కడే రాజకీయాశ్రయం లభించింది. తాను తన అధ్యక్ష పదవికి రాజీనామా చేయలేదని, తన ముందు కార్యక్రమం తరువాత వెల్లడించగలనని ఆయన అన్నారు.

వచ్చేఏడు 5 లక్షల టన్నుల చక్కెర నిల్వ

వ్యాపార లాభాపేక్ష నరికట్టేందుకు పాటిల్ కొత్తవిధానం

బొంబాయి జూలై 12

చక్కెర ఎగుమతులను ప్రోత్సహించే ప్రభుత్వ విధానాన్ని ఆసరాగా చేసుకొని, ధరలను పెంచే వర్తకుల కోరికను ప్రభుత్వం గమనించింది. ఈ అవాంఛనీయ పరిస్థితి తిరిగి పునరావృతం గాకుండా వచ్చేసంవత్సరం దేశంలో అత్యవసర పరిస్థితిలో విడుదల చేసేటందుకు, 5 లక్షల టన్నుల చక్కెర నిల్వను యేర్పాటు చేయాలనుకుంటున్నామనీ, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడ ప్రకటించారు.

మన దేశంలోని ప్రజల అవసరాల కోసం 25 లక్షల టన్నుల పంచదార కేటాయించబడింది, 23 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారక ద్రవ్యం సంపాదించే లక్ష్యంతో 5 లక్షల టన్నుల పంచదార ఎగుమతి చేయబడిందని ఆయన వివరించారు.

అయితే ప్రభుత్వం వద్ద అవసరమైనంత చక్కెర నిల్వలు లేనపరిస్థితిని వ్యాపారస్థులు దుర్వినియోగ పరిచారని ఆయన అన్నారు.

తిరిగి దేశంలో యిలాంటి పరిస్థితి యేర్పడకుండా, వచ్చే సంవత్సరం నుండి మూడు సంవత్సరాల్లో 5 లక్షల టన్నుల పంచదార నిల్వ యేర్పాటు చేయాలని నిశ్చయించబడిందని శ్రీ పాటిల్ వెల్లడించారు.

దేశంలో చక్కెర సరఫరాను ప్రస్తుత మేర్పడిన కొరతను తీర్చి పది వారాల్లో అవసరమయ్యే సరకు మార్కెట్లోనికి రావడంతో పరిస్థితి మెరుగు కాగలదని ఆశిస్తున్నామన్నారు.

చక్కెర నిల్వల పద్ధతిలోకి ప్రధానంగా ఆమోదించిన దిగుమతుల ఆధారంగా ఏటా 5 లక్షల టన్నుల చొప్పున 20 లక్షల టన్నుల చక్కెర నిల్వలు ఏర్పాటు చేస్తామని కూడా శ్రీ పాటిల్ ప్రకటించారు.

దేశంలో అదనంగా 20 లక్షల టన్నుల చెరకు పండించితే, స్వయం సమృద్ధి ఏర్పడగలదని ఆయనన్నారు.

"భారతదేశంలో ప్రశాంతత"

అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్ బ్రెత్ ప్రకటన

మద్రాసు, జూలై 12

భారత దేశంలో నేడు పటిష్టమైన ప్రశాంతత ఏర్పడిందని అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్ బ్రెత్ నేడిక్కడ చెప్పారు

ప్రొఫెసర్ గాల్ బ్రెత్ న్యూఢిల్లీ నుండి విమానంపై కొలంబో వెళుతూ నేటి సాయంత్రం ఇక్కడ మీనంబాక్కం విమానాశ్రయంలో పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ భారతదేశంలో అస్థిర పరిస్థితి అంతమైనట్లేనా అని ప్రశ్నించగా, పై విధంగా చెప్పారు.

భారతదేశంలో అమెరికా విమానాలు, భారత వైమానికదళ విమానాలకలసి సంయుక్తంగా విన్యాసాలు చేస్తాయని పత్రికలలో వెలువడ్డ వార్తలపై మీ వ్యాఖ్యయేమిటని ఒకరు ప్రశ్నించగా, తాను వార్తలు చదవలేదని అన్నారు.

భారత ప్రధానిని తాను నిన్న రెండు పర్యాయాలు కలుసుకున్నానని ఆయన చెప్పారు. అయితే ఆ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణలపై మాత్రం మౌనంగా ఉండటానికే నిశ్చయించుకున్నానన్నారు.

గత అక్టోబర్ లో చైనా భారతదేశంపై దాడి చేసినప్పుడు అమెరికా భారతదేశానికి ఉరవడి పరవడిగా సహాయం చేసిందని, ప్రపంచంలో భారతదేశానికి మిత్రులున్నారనే వాస్తవానికి నిదర్శనమని ఆయన అన్నారు.

పాఠశాలల పిల్లల నిమిత్తం మద్రాసు ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రిందట ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం, తనకు మరితర వాటి అన్నింటి కంటె మరీ ఎక్కువ ఆనందాన్ని కలిగించిందని ఆయన చెప్పారు.

పంజాబు ముఖ్యమంత్రిపై ఆరోపణల పత్రం

రాష్ట్రపతికి ప్రతిపక్ష నాయకుల సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 12

పంజాబులోని ప్రతిపక్ష నాయకులను కలుసుకోవడానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ అంగీకరించారు.

పార్టీలతో నిమిత్తంలేకుండా ఎవరైనా ఇంటర్వ్యూలకు ముందుగా కోరే మామూలు పద్ధతి ననుసరించే పంజాబు నాయకులను రాష్ట్రపతి కలుసుకుంటారని రాష్ట్రపతి భవనం వర్గాలనుండి తెలుస్తోంది.

పంజాబు ప్రతిపక్ష నాయకులను కలుసుకోవడానికి "ప్రత్యేక ప్రాధాన్యత" లేదని తెలియజేస్తూ రాష్ట్రపతి భవన వర్గాలు ఈ విషయాన్ని తెలుపుతున్నారు.

మాస్టర్ తారాసింగ్, శాసనసభలోని వివిధ ప్రతిపక్షాల నాయకులు రాష్ట్రపతిని రేపు కలుసుకోనబోతున్నారు. పంజాబు ముఖ్యమంత్రిపై గల ఆరోపణలు గల ఒక విజ్ఞాపన పత్రాన్ని వారు రాష్ట్రపతికి సమర్పించనారు.

జూన్ లో టోకు ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 12

ఈసంవత్సరం జూన్ చివరివారంలో అంతకుముందు వారంకంటే టోకు ధరల సూచిక 0.7 పాయింట్లు హెచ్చిందని అధికారులు నేడు ప్రకటించారు.

ఈ లెక్కలను 1958 సంవత్సరం మార్చి చివరి వారం టోకు ధరల సూచిక 100 పాయింట్లు ఆధారంగా తయారుచేశారు.

ప్రభుత్వ పరిశమల్లో కార్మిక విధానాలు

రాష్ట్ర కార్మిక మంత్రులతో శ్రీ నందా చర్చలు

న్యూఢిల్లీ, జూలై 12

వివిధ రాష్ట్రాలలోవున్న ప్రభుత్వ పరిశ్రమలలో యేర్పడే పారిశ్రామిక వివాదాన్ని కేంద్రానికి మార్పిడి చేయడానికి యీరోజు యిక్కడ సమావేశమైన రాష్ట్ర కార్మిక మంత్రులు తమ వ్యతిరేకతను ప్రకటించినట్లు తెలియ వచ్చింది.

వివిధ రాష్ట్రాల కార్మిక మంత్రుల ఈ సమావేశాన్ని, త్రైపాక్షిక కార్మిక మహాసభ సందర్భంగా పారిశ్రామిక శాంతి తీర్మానం అమలును సమీక్షించేటందుకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ యేర్పాటు చేసింది.

వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వ పరిశ్రమలలో కార్మిక సంబంధాలను కేంద్రమే బాధ్యతవహించాలనే సమస్యపై రాష్ట్రప్రభుత్వాల ఆమోదం లేకుండా ఎలాంటి నిర్ణయమూ చేయబోవడంలేదని, యీ సందర్భంలో శ్రీ నందా, ఉత్తర ప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీమతి సుచేతా కృపలానీకి, తదితరులకు హామీ ఇచ్చినట్లు తెలియ వచ్చింది. అయితే ఈ వ్యవహారాన్ని కేవలం రాజ్యాంగ సంబంధమైన విషయంగా మాత్రమే గాకుండా "పని సౌలభ్యం" దృష్టితో పరిశీలించాలని ఆయన వాదించారట.

ఈ సమావేశంలో మంత్రులు దేశ వ్యాపితంగా నెలకొన్న పారిశ్రామిక సంబంధాల పరిస్థితిని సమీక్షించి, ఇటీవలి కాలంలో యీ రంగంలో "రాజకీయ ప్రోద్బలాలు" హెచ్చుగా పనిచేస్తున్నట్లు నిర్ధారణకు వచ్చారు.

ఇది చాలా తీవ్రమైన విషయమనీ, దాని దుష్ఫలితాలు చాలా హెచ్చుగా వుండగలవనీ శ్రీ నందా తన ఆందోళన వెలిబుచ్చినట్లు తెలియ వచ్చింది.

ఇదే సందర్భంలో శ్రీ నందా కొన్ని ప్రాంతాలలో కార్మికులు నిర్బంధ పొదుపు పథకాన్ని వ్యతిరేకించుచూ వుండడాన్ని ప్రస్తావించి, పారిశ్రామిక శాంతి తీర్మానంలో సైతం కార్మికులు తమ ఆదాయాలను పొదుపు చేసుకోవాలనికోరబడిందనిచెప్పారట.

మహారాష్ట్ర కార్మిక మంత్రి, బొంబాయిలో పొదుపు పథకానికి ప్రతిఘటన లేకపోయిందని, 80 శాతం కార్మికులు తమ జీతాలను తీసుకున్నారనీ, మిగిలినవారూ క్రమంగా తమ జీతభత్యాలు గ్రహిస్తారని తాము ఆశిస్తున్నామని చెప్పినట్లు తెలియవచ్చింది.

కార్మిక చట్టాలు అమలు జరగక పోవడంతో బాటు, రాజకీయ లక్ష్యాలతో పారిశ్రామిక వివాదాలు హెచ్చుగా ప్రోత్సహించబడుతున్నవని శ్రీ నందా యీ సమావేశంలో అన్నారట.

కాంట్రాక్టు కార్మికులు

ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యకూడా చర్చకు వచ్చింది, యీ విధానాన్ని రద్దు చేయడమా, లేదా యీ పద్ధతిని క్రమబద్ధం చేయడమా అనేదిగా అని పలురాష్ట్రాల కార్మిక మంత్రులు కోరారు.

కంట్రాక్టు కార్మికుల పని పరిస్థితులను క్రమబద్ధం చేసేటందుకు, లేదా యీ విధానాన్ని రద్దు చేసేటందుకు ఒక చట్టం రూపొందించబడుతున్నదనీ, యీ చట్టంద్వారా "ప్రధాన యజమాను"లు, "కంట్రాక్టరు"ల బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడం జరుగుతుందని శ్రీ నందా అన్నారు.

వేములకూర్మయ్యకు కొత్తపదవి

హైదరాబాద్, జూలై 12

మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్య ఆంధ్రప్రదేశ్ అస్పృశ్యకులాల సంస్థ అధ్యక్షుడుగా నియమించబడినట్లు తెలుస్తోంది.

ఇప్పటివరకూ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఈ సంస్థకు అధ్యక్షులుగా వున్నారు.

మలేషియా సమాఖ్య ఏర్పాటుకు వ్యతిరేకిస్తూ డా. సుకర్నో చేసిన ప్రకటనపై ఐ.రా.స. ప్రధాన కార్యదర్శి యూథాంట్ ప్రధాన సలహాదారు శ్రీ సి. వి. నరసింహన్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ద. వియత్నాంలో 11 మందికి ఉరిశిక్ష

సైగాన్ సైనిక కోర్టుచేవిధింపు

సైగాన్, జూలై 12

రెండు సంవత్సరాల క్రితం దక్షిణ వియత్నాం అధ్యక్షుడు గోడిన్ డియం ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి సైనికకుట్ర పన్నారంటూ, తొమ్మిది మంది సైనికాధికారులకు, మరియిద్దరు సాధారణ పౌరులకు సైగాన్ సైనిక కోర్టు యీరోజు మరణశిక్ష విధించింది.

నిందితులు పదకొండు మంది 1960 నవంబర్ లో జరిగిన సైనిక తిరుగుబాటు విఫలత అనంతరం విదేశాలకు పారిపోయారు.

వీరి పరోక్షంలోనే విచారణ కొనసాగింది.

గ్రీసు రాజ దంపతుల స్వదేశ పయనం

బ్రిటన్ లో 3 రోజుల పర్యటన అనంతరం

లండన్, జూలై 12

మూడు రోజులపాటు అతి ఉద్రిక్త వాతావరణంమధ్య బ్రిటన్ సందర్శించిన గ్రీసు రాజదంపతులు యీరోజు విమానంలో స్వదేశానికి తిరిగి బయలు దేరారు.

గ్రీసులో రాజకీయ ఖైదీల నిర్బంధాన్ని నిరసిస్తూ, వివిధ వర్గాల ప్రతిచోటా బ్రిటిష్ పౌరులు ప్రదర్శనలు జరిపారు. ఈ ప్రముఖ అతిథుల భద్రతకోసం రక్షణయేర్పాట్లు చేయటంలో ప్రభుత్వం చాలా యాతన పడాల్సి వచ్చింది.

ఈ సందర్భంలో అనేక చోట్ల పోలీసులకు, పౌరులకు ఘర్షణలుగూడా జరిగాయి.

అయితే రాజదంపతులు విమానంలోనికి ఎక్కేముందు మాత్రం ఎలాంటి సంఘటనలు జరగలేదు.

ఈ మూడు రోజులు తమవెంట అంగరక్షకులుగా వ్యవహరించిన మోటారు సైకిల్ దళ సైనికులతో, రాజదంపతులు విమానాశ్రయంలో కరచాలనం చేసి వీడ్కోలు పుచ్చుకున్నారు.

పరిశ్రమల కేంద్ర సలహా సమితి

నూతన సభ్యుల ఎన్నిక

న్యూఢిల్లీ, జూలై 12

పరిశ్రమల కేంద్ర సలహా సమితి, వాణిజ్య, పరిశ్రమలమంత్రి అధ్యక్షుడుగా నూతన సభ్యులతో తిరిగి ఏర్పాటుయింది.

పరిశ్రమల యజమానులు, ఉద్యోగులు, వినియోగదారులు, ఉత్పత్తిదారులకు ప్రాతినిధ్యం వహించే 28 మంది సభ్యులు గల యీ సమితి జూలై 8 నుండి రెండు సంవత్సరాలపాటు పని చేస్తుంది.

యజమానుల తరఫున శ్రీయుతులు భరత్ రాం, టాటా, బిర్లా, మఫత్ లాల్, మహేంద్ర, ప్రసాద్ తదితరులు, ఉద్యోగుల తరఫున ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాత్సవ, ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వాసవదా, మైఖేల్ జాన్, హిందు మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మనోహర్ కొట్వాల్, వినియోగదారుల తరఫున శ్రీ భార్గవా, శ్రీ రత్నాకర్, శ్రీ రామకృష్ణన్, ఉత్పత్తిదారుల తరఫున డాక్టర్ రామస్వామి మొదలియార్, మహాలింగం ప్రభృతులు యీ సమితిలో ఉన్నారు.

మధ్యధరా ప్రాంతం అణ్వస్త్రమండలం గానే ఉండాలట

టర్కీ ప్రకటన

అంకారా, జూలై 12

సోవియట్ యూనియన్ కు అణ్వస్త్రాలున్నంతకాలం మధ్యధరా ప్రాంతం అణ్వస్త్ర రహిత మండలంగా ఉండజాలదని సోవియట్ లేఖకు జవాబుగా టర్కీ నేడొక పత్రాన్ని ఇక్కడ విడుదల చేసింది.

శంకుస్థాపన

(1 పేజీ తరువాయి)

రనీ ఈ వాస్తవం కొనసాగితే, తామిచ్చిన రాయితీలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసే అవకాశం వున్నదని శ్రీ సంజీవరెడ్డి పారిశ్రామిక వేత్తలను హెచ్చరించారు.

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీసంస్థాపకులు మంత్రుల బంధువులు, మిత్రులూ కావటంవల్ల వారికి ప్రత్యేక సౌకర్యాలను తాము కల్పించామని, నిరాధారంగా కొంత మంది ప్రచారం చేస్తున్నారనీ కాని, ఇటువంటి పరిశ్రమను స్థాపించే ఎవరికయినా ఇటువంటి సౌకర్యాలను కలిగించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధమేననీ ఆయనన్నారు.

మొరార్జీ ప్రసంగం

దేశంలో పారిశ్రామికాభివృద్ధి జరిగినపుడే, దారిద్ర్య విముక్తి సాధ్యమని శ్రీ మొరార్జీ దేశాయి ప్రసంగిస్తూ అన్నారు. దేశంలో ఒక్క భారీపరిశ్రమల అభివృద్ధే చాలదనీ, మధ్యరకం, చిన్నరకం పరిశ్రమలుకూడా అభివృద్ధి కావలసిన అవసరం ఎంతయినావుందనీ ఆయన అన్నారు.

చిన్న పరిశ్రమలు, మధ్యరకం పరిశ్రమల అభివృద్ధి అవసరాన్ని గుర్తించి, ఉత్సాహంగా ముందుకు వస్తున్న చిన్నరకం పరిశ్రామాధిపతులకు విరివిగా ఆర్థిక సహాయం చేయవలెనని తాను బ్యాంకులకు లేఖలు వ్రాశానని ఆయన చెప్పారు.

వ్యవసాయ అభివృద్ధికికూడా, పారిశ్రామికాభివృద్ధి అవసరమనీ, పరిశ్రమలు జయప్రదంగా నిర్వహించబడాలంటే, యజమానుల మధ్య కార్మికుల మధ్య సత్సంబంధాలు ఉండాలని అన్నారు.

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ 100 ఎకరాల విస్తీర్ణంగల స్థలంలో 8 కోట్ల పెట్టుబడితోనిర్మించబడుతుంది. ఇక్కడ ఏటా 9 వేల టన్నుల వివిధ రకాల మోటారు కార్ల విడిభాగాలు తయారవుతాయి. వచ్చే సంవత్సరాంతానికి ఈ కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఈ కంపెనీ, డైరక్టర్ బోర్డు చైర్మన్ శ్రీ ధర్మతేజా మాట్లాడుతూ, ఈ కర్మాగారంలో రక్షణ పరికరాలకు అవసరమయిన సామగ్రిని తయారు చేయటం కూడా సాధ్యమని, జపాన్ సహాయంతో ఈ కర్మాగారం వర్కుషాపు ఉత్పత్తి స్థాయి10టన్నుల బరువుల పెద్దరకం ట్రక్కులనుకూడా తయారుచేయగలదని అన్నారు.

ఈ కర్మాగారం డైరక్టర్ల బోర్డులో శ్రీయుతులు శ్రీనివాసరావు, యస్. తిరుమలరావు, వై. యస్. ప్రసాద్, యస్. యస్. అప్పారావు, బొప్పన హనుమంతరావు తదితరులు వున్నారు. బొప్పన హనుమంతరావు గారు మేనేజింగ్ డైరక్టరుగా వుంటారు. (వి. వి.)

పారిశ్రామిక శాంతి తీర్మానం అమలుపట్ల రాష్ట్ర కార్మిక మంత్రుల సంతృప్తి

న్యూఢిల్లీ, జూలై 12

పనులనుండి కార్మికుల తొలగింపు మున్నగు వివాదాలను ఇచ్ఛికంగా మధ్యవర్తి తీర్పుకు పంపుకునే పద్ధతిని ఆయా యజమానులు, కార్మికులచే ఆమోదింపజేయడానికి నేడిక్కడ జరుగుతున్న రాష్ట్ర కార్మిక మంత్రుల సమావేశం ఒక సాధారణ అంగీకారానికి వచ్చింది.

తమతమ రాష్ట్రాలలో పారిశ్రామిక శాంతితీర్మానం అమలువల్ల జరిగిన అభివృద్ధిని ఆయా రాష్ట్ర కార్మిక మంత్రులు సమీక్షించారు. తీర్మానం అంశాలను అమలు జరపడంలో రాను రాను గట్టిగా వెనకట్టు కనుపించినా, మొత్తం మీద దీనివల్ల చక్కటి పారిశ్రామిక వాతావరణం నెలకొని, ఉత్పత్తి బాగా పెంచడానికి అవకాశం కలిగించిందని వారు అభిప్రాయపడ్డారు.

కార్మిక సంఘాలలో అంతరంగిక పోటీలున్నాయని, కొన్ని సందర్భాలలో కార్మికులు జరిపే ఆందోళనలకు రాజకీయ కారణాలు మరుగున వుంటున్నాయని కొందరు మంత్రులు ఫిర్యాదు చేశారు.

పారిశ్రామిక కేంద్రాలలో విస్తృతంగా వివాదాలు పరిష్కరించే ఏర్పాటు చేయడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది.

కేంద్ర ప్రభుత్వ కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమావేశంలో మాట్లాడుతూ, పబ్లిక్ రంగంలో ఏదైనా పరిశ్రమకు సంబంధించిన కార్మిక వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేకమైనసిఫార్సుచేసినట్లయితే, ఆ సిఫార్సును ఆమోదించడానికి వీల్లేని బలమైన కారణాలుంటేతప్ప, లేకపోతే దానిని సర్వసాధారణంగా అంగీకరించవలసిందే. అట్టి పరిస్థితిలో ఆ పరిశ్రమతో సంబంధమున్న ప్రభుత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శీఘ్రంగా నిర్ణయం తీసుకొనడానికి వీలుగా వెంటనే చర్చలు జరగడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

బస్సురేట్ల హెచ్చింపుకు నిరసనగా 4 వేల సంతకాలు

బందరు, జూలై 13

బస్సు రేట్ల హెచ్చింపు నిరసనోద్యమ సందర్భమున, బందరు తాలూకా జనసంఘం వారు 4 వేల సంతకాలు సేకరించి రవాణామంత్రికి మెమోరాండం పంపారు.

రేడియో

సోమవారం, జూలై 15
శ 1885 ఆషాఢ 24

విజయవాడ

357.1 మీ (840 కిలో సై.)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం. వా, 6-45 భక్తిరంజని: (హై బి) 6-55 సూక్తిముక్తావళి; 7-0 తె వా, 7-15 చేటపి శేషం, 7-20 చతురంగం; 7-30 జి ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 8-0 ఆం వా, 8-15 హైదరాబాద్ బి లె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-00 వారసమీక్ష, 12-10 భారతదేశం - చైనా భూతము (రూపకము; 12 30 కార్మికులకు 1-0 జి ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 1-30 ఫిల్మ్ సంగీతం, 1 40 హిం వా, 1-50 తె. వా, 2-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా; 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు, 7-30 వీణ; 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 వీణ, 8-50 ప్రస్తుతాంశం, 9-00 ఆం. వా; 9-10 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 లయవిన్యాసం, 9-45 రసమయి (హై బి); 10-00 భక్తిరంజని భజగోవింద శ్లోకాలు, 10-30 ఆ. వా; 10-35 వాతావరణసూచన, సమాప్తి-జనగణమన.

హైదరాబాద్ - ఎ

(405.4 మీ 740 కిలో సై.)

ఉదయం 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 ఆం. వా, 6-45 భక్తిరంజని: వెన్నెంటి కొండబాబు గారి నిత్య వచనాలు, 6-55 సూక్తిముక్తావళి; 7-00 హి వా; 7-15 ప్రస్తుతాంశం, 7-20 శారదా రామనాథన్, 8-0 ఆం వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 ఖయాల్, 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విం రిలే, 12 10 హై. బి. రిలే, 12 30 కార్మికుల కార్యక్రమం; 1-00 ఖవాల్; 1-30 లలిత సంగీతం: యెంకి పాటలు, 1-40 హిం. వా; 1-50 తె. వా, 2-00 హై. బి రిలే, 2-10 ఉ వా, 2-20 హై బి రిలే, 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-20 విజయవాడ రిలే, 7-0 తె. వా, 7-15 ఖ్యాలిగీత్, 7-30 హై బి. రిలే, 8-00 ప్రస్తుతాంశం, 9-0 ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 ఖ్యాతులాదేవి - ఖయాల్, 10-30 ఆం వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-జనగణమన.

హైదరాబాద్ - బి

89.42 మీ (3355 కిలో సై)

ఉదయం: 6-30 సుప్రభాత్. -45 సమాప్తి.

49.02 మీ 6120 కిలో సై

9-00 హై. ఎ. రిలే, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ 7140 కిలో సై;

మధ్యాహ్నం: 11-40 హై ఎ. రిలే; 2-10 శారదా రామనాథన్, 12-30 హై. ఎ రిలే; 2.00 వాతావరణ సూచన, వాద్య బృందం, 2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు; 7-30 విజయవాడ రిలే, 8-30 వారంరాశి సమీక్ష, 8-40 విజయవాడ రిలే, 8-50 ప్రస్తుతాంశం, 9-10 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 విరామ సంగీతము, 9-40 హై. ఎ రిలే, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-జనగణమన

మద్రాసు - బి

341.5 మీ 1420 కిలో సై)
60.98 మీ 4920 కిలో సై.

ఉదయం 6-40 మంగళగానం, 7-00 తె. వా; 7-15 వాద్యగోష్ఠి, 7-30 వీణ; 8-00 ఆం వా, 8-10 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 12.00 కర్షకుల కార్యక్రమం, 12-30 మ. ఎ. రిలే, 1 00 వాద్యబృందం; 1-30 ఆం. వా, 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-0 మధురగీతం, 2-10 మ. ఎ. రిలే, 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-30 శాస్త్రీయ సంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-40 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు - (ఆంగ్లం), 6-50 కార్యక్రమ వివరణ (తమిళం), 6-55 కె. లక్ష్మణన్, 7-0 తె. వా, 7.15 సంగీతమాల, 8 00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వార్తలు, 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 ఎదబాటు-నాటిక, 9 45 రసమయి (హై బి), 10-00 భక్తిరంజని (వి. బి), 10-35 ప్రసార సమాప్తి - జనగణమన.

రాయపూర్‌లో డిసెంబరు 27, 28 29 తేదీలలో జరిగే సర్వోదయ సమ్మేళనానికి ఏర్పాట్లు చేసేందుకు నిర్ధ పార్టీలకు చెందిన 41 మందితో ఒక కమిటీ ఏర్పాటయ్యింది.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన ఆఫ్‌సెట్ కాలెండరుల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను మంచి కమీషను వెలలు 60% తగ్గింపు ఇడివని వ్రాయండి.

Ajanta Art Calendar Mfg.,
P B. 255, Madras-1

పోయినది

షేక్ మహ్బూసాహెబు పేరుతో వున్న యస్ యస్. యల్. సి రిజిష్టరు, టి ఎ. సర్టిఫికేట్, యస్. పి సి. సర్టిఫికేట్, మరికొన్ని కాగితములుగల 4 తెల కాగితములుగల కవరు సంచిలో పెట్టి గుంటూరునుంచి విజయవాడకు ఒక లారీలో ప్రయాణం చేస్తూ పై సంచి మర్చిపోయి దిగిపోయినాను. లారీ నెంబరు గుర్తులేదు ఆ సంచి తెంటనే మాకు అందించినవారికి తగిన బహుమతి ఇవ్వగలను.

షేక్ మహ్బూసాహెబ్
గొలపల్లిపాడు, ఫిరంగిపురం తాలూకా,
గుంటూరు జిల్లా.

ఆటో మోటివ్

ఒక డ్రైవరుతో సహా 13 సీట్లు గల 1948 మోడల్ షెవర్లెట్ ఇంజన్ 34 తో ఒక "కామర్ వాన్" ఒక అదనపు చక్రముతో (స్పేరు వీలు) మంచిరన్నింగ్ కండిషన్‌లో యున్నది.

ఈ వ్యానున్నూ, దీనికి విడిభాగము లున్న ఫ్యాక్టరీ పనిచేయు కాలమున ఏ వారమునైన తనిఖీ చేసుకొనవచ్చును. ఆలా చూచుటకు వచ్చువారు ప్రథమమున మాతో, మా ఫోన్ నెం. 23, తాడేపల్లి ద్వారానైన లేక మా చిరునామాకు వ్రాసి తెలుసుకొనిరావలెను. ఆ మంచిది.

టెండర్లు సీలుచేసిన కవరులో కవరుపై "కామర్ వాన్" (వాన్, దాని విడిభాగములు) అని వ్రాసి పంపుకొనవలెను ఈ టెండరు 31-7-63 తారీఖు లోపల యీ దిగువ కనపరచిన చిరునామాకు పంపించుకొనవలయును.

మేనేజిమెంటు వారు కొటేషన్‌ను ఆమోదించు హక్కు రిజర్వు చేసుకొనబడియున్నది.

చిరునామా: మేనేజరు,
కృష్ణాసిమెంటు వర్క్స్
కృష్ణాసిమెంటు వర్క్స్ పోష్టు,
గుంటూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు - తేది పొడిగింపు

(పబ్లిక్ వర్క్సు శాఖ)

ఈ క్రింద నుదహరించిన పనుల టెండర్లు తీసుకొను గడువు 15-7-1963 నుండి 30-7-1963 వరకు పొడిగింపబడినది.

తదనుసారంగా టెండరు దరఖాస్తు ఫారములు వగైరాలు ది 26-7-1963 నుండి 29-7-1963 వరకు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

తదితర నిబంధనలు పూర్వము ప్రకటించిన ప్రకారము యుండును.

పని పేరు	కాంట్రాక్టు సొమ్ము	టెండరు ఫారముల ఖరీదు డబ్బు
1. ఖమ్మం జిల్లా		
(ఎ) బూర్గంపాడు - ఏటూరు నాగారం రోడ్డు భాగం నిర్మాణం. (మట్టిపని మరియు సర్ఫేసింగు)	రూ. 5,00,000	రూ న పై. 24-48
(బి) డోర్నకల్ నుండి లింగాలవరకు ఖమ్మం - ఇల్లెందు రోడ్డును కలుపుచు రోడ్డును నిర్మించుట. (మట్టిపని మరియు ఫార్ మేషను)	5,83,000	26-50

ఆ. జి కె మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజినీరు, పి డబ్ల్యు డి,
వరంగల్ సర్కిల్, హనుమకొండ

ద. ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ నాయకుల నిర్బంధం

జోహాన్స్‌బర్గ్, జూలై 12

నిషేధించబడిన దక్షిణాఫ్రికా జాతీయ కాంగ్రెస్ సభ్యులనే మిషపై నిన్న పోలీసులు 19 మంది పౌరులను నిర్బంధించారు.

అరెస్టయినవారిలో యీ సంస్థ మాజీ ప్రధాన కార్యదర్శి వాల్టర్ సిసులో, మరో 90 సంవత్సరాల భారతీయుడు శ్రీ అహ్మద్ కథ్రాడా అనే ఆతడు వున్నారు.

శ్రీ అహ్మద్ గత సంవత్సరం అక్టోబర్ నుండి గృహ నిర్బంధంలో వుండగా, ఏప్రిల్ మాసంలో అదృశ్యుడయ్యాడు.

భారతీయ నౌకాదళ విన్యాసాలు

అరేబియా సముద్రం, బంగాళాఖాతాల్లో

ఐ ఎన్ ఎస్. మైసూర్, జూలై 12

అరేబియా సముద్రంలో మూడు రోజులుగా సాగిన నౌకా విన్యాసాల అనంతరం మైసూర్, రాజ్‌పుత్, రాణా అనే మూడు నౌకలు నిన్న సాయంత్రం కొచ్చిన్ రేవుకు చేరుకున్నాయి.

వేసవి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న యీ నౌకా విన్యాసాలు మరికొన్ని వారాలపాటు బంగాళాఖాతంలోనూ, మలక్కా జలసంధిలోనూ జరుగుతవి. భారతీయ నౌకాదళంలో సరికొత్తగా చేర్చబడిన మరికొన్ని ఓడలు కూడా యీ విన్యాసాలలో పాల్గొనున్నవి.

ఈ విన్యాసాలతో మన నౌకలు కొన్ని [illegible], సింగపూర్, మలయా, సింహళం రేవులను గూడా సందర్శించుతవి.

భారత నౌకాదళ ప్రధానాధికారి రేర్ అడ్మిరల్ ఎ. కె. ఛటర్జీ యీ విన్యాసాలకు ఆధిపత్యం వహిస్తున్నారు.

ద. ఆఫ్రికా, పోర్చుగల్‌లపై ఐ. రా. స.కు ఫిర్యాదు

30 ఆఫ్రికన్ రాజ్యాల లేఖలు

ఐ. రా. స., జూలై 12

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న మాలిన్య విధానమూ, పోర్చుగీసు వలసల్లోని పరిస్థితి ప్రపంచ శాంతికి తీవ్ర ప్రమాదంగా తయారయ్యాయని, 32 ఆఫ్రికా దేశాలు ఐ. రా. సకు వ్రాసిన లేఖల్లో తెలియజేశాయి.

ఐ రా. స. సర్వసభ్య సమావేశాల్లోనూ, భద్రతా సమితిలోనూ ఆమోదించిన తీర్మానాలను దక్షిణాఫ్రికా పదేపదే ఉల్లంఘిస్తున్నందున, యీ సమస్యకు తగిన పరిష్కారాన్ని ఐ రా స రూపొందించాలని వారి లేఖల్లో కోరారు.

పోర్చుగీసు వలసలు కొన్నింటిలో యీ నాడు "యుద్ధ పరిస్థితి" నెలకొని వుంది, యిది ఆఫ్రికా ఖండంలో శాంతికి, ప్రపంచానికి గూడా ప్రమాదకారి కానున్నదని యీ రాజ్యాల వారు తమ లేఖల్లో పేర్కొన్నారు.

జూలై మాసంలో సమితి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న మొరాకో ప్రతినిధి అహ్మద్ బెన్‌హిమా ఈ లేఖలోని అంశాలపై యితర దేశాల ప్రతినిధులతో సమాలోచనలు ప్రారంభించారు.

నెహ్రూ లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా యివ్వాలట

లోహియా డిమాండ్

అలహాబాద్ జూలై 12

ప్రధాని నెహ్రూ లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడవలసిందిగా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రామమనోహర లోహియా నేడు ప్రకటించారు.

ప్రధాని నియోజక వర్గంలోని ఫూల్పూర్‌లో జరిగిన బహిరంగ సభలో శ్రీ లోహియా ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"ఈ మధ్య ఫరూఖాబాద్, అమ్రోహా ఉప ఎన్నికలలో తన జాతీయ, అంతర్జాతీయ విధానాలకు యీ ఎన్నికలు పరీక్ష అని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఓటర్లు ప్రతిపక్ష అభ్యర్థులను గెలిపించారు. అందుచేత తన మాటప్రకారం ప్రధాని నెహ్రూ రాజీనామా యిచ్చి తిరిగి ఎన్నికకు నిలబడాలి. ఈ మధ్య కొంతమంది శ్రీ నెహ్రూ ప్రధాని పదవికి రాజీనామా యివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కాని నేను అలా చేయుటలేదు. శ్రీ నెహ్రూ ప్రధాని పదవిని కొనసాగినా లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి తిరిగి ఎన్నికకు నిలబడాలని మాత్రమే నేను కోరుతున్నాను" అని శ్రీ లోహియా అన్నారు.

"రక్షణ కృషిలోను ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను నెరవేర్చటంలోను ప్రభుత్వం విఫలమయింది. అందుచేతనే కాంగ్రెసు ప్రభుత్వం అప్రతిష్ఠ పాలయింది" ప్రజల ఆగ్రహానికి గురైంది" అని శ్రీ లోహియా అన్నారు.

జాతివివక్ష, చట్టవిరుద్ధమనే ప్రకటనకు ఐరాస సాంఘిక, ఆర్థిక ఉపసంఘం ఆమోదం

జెనీవా, జూలై 12

జాతి వివక్షను ప్రపంచమంతటా చట్టవిరుద్ధమని ప్రకటిస్తూ ఐరాస సాంఘిక-ఆర్థిక ఉపసంఘం చేసిన ఒక ప్రకటనను ఆమోదించింది. దక్షిణాఫ్రికా ప్రభుత్వపు 'మాలపల్లి' విధానాలను ఈ ప్రకటన చట్టవిరుద్ధమని నిర్దేశిస్తోంది.

"మాలపల్లి విధానాలు, వాటికి గురిఅయిన వారికే కాకుండా, వాటిని అమలు జరుపుతున్న వారికి కూడ ప్రమాదకరమ"ని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది. అది ప్రపంచ శాంతికికూడా ప్రమాదకరమని హెచ్చరించింది.

"వారివారి జాతి, రంగు ఏమైనప్పటికీ తమ దేశ పరిపాలనావ్యవహారాల్లోనూ, వయోజనవోటింపు పద్ధతిపై జరిగే ఎన్నికల్లోనూ పాల్గొనే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంద"న్న ఈ ప్రకటనలోని ఒక అంశం స్పష్టంచేస్తోంది.

అమెరికా అణ్వస్త్ర బలం

పెరిగినట్లు రక్షణమంత్రి వెల్లడి

వాషింగ్‌టన్, జూలై 11

గత రెండు సంవత్సరాలలో అణ్వాయుధాలను అమర్చిన రాకెట్లను అమెరికా రెండింతలు పెంచిందని అమెరికా రక్షణమంత్రి రాబర్టు మెక్‌నమారా నేడు చెప్పారు.

అదే సమయంలో [illegible] కేంద్రీకరించిన అణ్వాయుధాలను 60 శాతం పెంచింది.

మైసూరులో నిర్బంధ సైనికశిక్షణ

అన్ని కళాశాలల్లో జూలై నుండి ప్రారంభం

బెంగుళూరు, జూలై 12

1963 జూలై నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి మైసూరులోని అన్ని కళాశాలలో మూడు సంవత్సరాల నిర్బంధ సైనిక విద్యను ప్రవేశపెడుతున్నారు.

సైన్యాన్ని విస్తృతపరచటమే యీ శిక్షణ లక్ష్యం.

జునాఘడ్‌లో దెబ్బలాట

జునాఘడ్ జూలై 13

నిన్న ఇక్కడ అన్యకులస్థులైన ఒక మైనర్ బాలిక పెళ్ళి విషయంలో కులానికి చెందిన ఇద్దరు వ్యక్తుల ప్రోత్సాహం కారణంగా రెండు మతాల మధ్య ఘర్షణ ఏర్పడింది. ఈ ఘర్షణలో ఒక వ్యక్తి తీవ్రమైన కత్తిపోట్లకు గురయ్యాడు. మరో పదమూడుగురు గాయపడ్డారు.

ఈ సందర్భంగా పోలీసులు స్థానిక జనసంఘ్ నాయకుడు శ్రీ సూర్యకాంత్ ఆచార్యతోపాటు అర్ధడజనుమందిని కస్టడీలోకి తీసుకున్నారు.

గాయపడ్డవారిలో ఐదుగురు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేరబడ్డారు.

హత్యకారులిద్దరూ గూడా అరెస్టు చేయబడ్డారు.

జీవితభీమా కార్పొరేషన్ సంఘంచే బొంబాయి హైకోర్టులో రిట్

బొంబాయి, జూలై 12

భారత జీవితభీమా కార్పొరేషన్ (సిబ్బంది) నిబంధనావళిలో కార్పొరేషన్ ఉద్యోగులు రాజకీయాలలో గాని, ఎన్నికలలో గాని పాల్గొనడాన్ని నిషేధించే 25, 23 నిబంధనలు రాజ్యాంగంలోని 19 వ నిబంధనకు విరుద్ధమంటూ జీవిత భీమా కార్పొరేషన్ ఉద్యోగుల సంఘమూ, కార్పొరేషన్ బొంబాయి డివిజన్‌లో అసిస్టెంటుగా పనిచేసే శ్రీ యస్ డబ్ల్యు. జోషి యీ సంఘము తరఫున దాఖలు చేసిన రిట్ పిటీషన్‌ను బొంబాయి హైకోర్టు జడ్జి శ్రీ [illegible] నేడు అడ్మిట్ చేసుకున్నారు.

సభలు - సమావేశాలు

నకిరేకల్లు కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం జూలై 15 ఉదయం 10 గంటలకు నకిరేకల్లులో జరుగుతుంది సాయంత్రం 5 గంటలకు పంతకాల సేకరణ ప్రారంభోత్సవం జరుగుతుంది.

అ శీర మండి నాగార్జునసాగరు [illegible] ఎడిషనల్ డిప్యూటీ కమిషనర్‌కు లొంగిపోయినట్లు అధికారికంగా ప్రకటించబడింది.

పాక్-అమెరికా సంబంధాలు

తృప్తికరమని గాల్‌బ్రెయిత్

కొలంబో, జూలై 13

పాకిస్తాన్‌తో అమెరికా నిష్కపటంగా ప్రవర్తిస్తున్నదని, భారతదేశానికి సహాయం చేయటంలో అమెరికా తంత్రాన్ని గురించి పాకిస్తాన్‌తో చెప్పామని అమెరికా రాయబారి గాల్‌బ్రెయిత్ ఇక్కడ అన్నారు.

పత్రికా గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తూ గాల్‌బ్రెయిత్ ఇంకా ఇలా అన్నారు.

చైనా దాడి ప్రమాదం చాలా తీవ్రమైనది కనుక పాకిస్తాన్ అర్థం చేసుకోగలదని తాను ఆశిస్తున్నట్టు ఆయన అన్నారు.

భారత చైనా వివాదాన్ని పరిష్కరించేందుకు కొలంబో సమావేశ దేశాలు చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా శ్రీమతి బండారునాయకే చేసిన కృషిని అందరూ శ్లాఘించారని ఆయన అన్నారు.

మూడురోజుల పర్యటనకు గాల్‌బ్రెయిత్ నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు. సోమవారం నాడు భారతదేశం వచ్చి ఆయన స్వదేశానికి తిరిగి వెళ్ళిపోతారు.

అమెరికా సహాయాన్ని దక్షిణ వియత్నాం, మలేషియాలాంటి దేశాలు ఉపయోగించుకోగలవా అన్న ప్రశ్నకు అవకాశవాదులు అక్కడ ఎప్పుడూ ఉంటూనే ఉన్నారని అంటూ సమాధానమిస్తూ భారతదేశం, సింహళం, పాకిస్తాన్ దేశాలకు సమంజసమైన నాయకులున్నారని ఆయన అన్నారు.

బ్రిటిష్ గయానా కొట్లాటల్లో మృతుల వివరాలు

జార్జిటౌన్, జూలై 13

గత సంవత్సరం ఏప్రిల్ నుంచి బ్రిటిష్ గయానాలో జాతులమధ్య చెలరేగిన కొట్లాటల సందర్భంలో మొత్తం నలుగురు భారతీయులు, ఎనిమిదిమంది నీగ్రోలు చనిపోయారని, పోలీసు అధికారులు నిన్న తెలియజేశారు. వందలాది భారతీయులు, నీగ్రోలు గాయపడ్డారు.

తూ. జర్మనీ సహకారంతో కాశ్మీరులో రెండవ థర్మల్ స్టేషన్

నిర్మాణానికి సూత్రప్రాయంగా అంగీకారం

నగర్, జూలై 13

కాశ్మీర్ లోయలో జమ్మూ జిల్లాకు చెందిన 'నిచ్చు' విస్తృతి గనులవద్ద రెండవ విద్యుత్ ఉత్పాదక థర్మల్ స్టేషన్ను తూర్పు జర్మనీ సహకారంతో నిర్మించేవిషయమై కాశ్మీర్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి తాము సహకరించడానికి తూర్పు జర్మనీ తన సంసిద్ధతను వెల్లడించినది. ఇదివరకే కాశ్మీరులో ఖనిజ సంపదను వెలికితీయడానికి తూర్పు జర్మనీ తన సంసిద్ధతను తెలియజేసింది.

కాశ్మీర్ ప్రధాని భక్షీ గులామ్ మహమ్మద్, రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ డి. పి. ధార్ తూర్పు జర్మని చేసిన ప్రతిపాదనలను సూత్రప్రాయంగా ఆమోదించారని రాష్ట్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ఐ పి ఎ విలేకరికి తెలియజేశారు.

థర్మల్ స్టేషను నిర్మాణానికి సంబంధించిన శిక్షణ పొందడానికి 6 గురు ఇంజనీర్లను రాష్ట్రప్రభుత్వం యుగోస్లావియాకు పంపుతుంది.

కలహాట్ వద్ద మొదటి థర్మల్ స్టేషన్ యుగోస్లావియా సహకారంతో నిర్మించబడుతుంది. దీనికి 4 కోట్లు ఖర్చవుతుంది. ఇందుకు అవసరమైన యంత్ర సామగ్రి సరంజామా చివరకు యుగోస్లావియా నుండి వస్తుంది.

కోరుట్ల మునిసిపల్ కార్మికుల జీతాల నిరాకరణ

కోరుట్ల, జూలై 10

కరీంనగర్ జిల్లా కోరుట్ల మునిసిపల్ కార్మికులకు గత అనేక సంవత్సరాల నుండి మొహర్రం పండుగకు పూర్తి దినపు సెలవు యిస్తూ వచ్చారు. ఈ సంవత్సరం కార్మికులు ఎప్పటి విధముగా ఇట్టి పండుగరోజు పని చేయటానికి హాజరు కాలేదు. ఐతే మునిసిపల్ అధికారులు ఆ దినము గైర్‌హాజర్ అని అనుకొని జీతాలు కోశారు. ఈ విధముగా గైర్ హాజరీ వేయకూడదని గతములోని విధముగా సెలవును అమలుపరచవలెనని అధికారులకు కార్మికులు విజ్ఞప్తిపత్రము నిచ్చారు. కాని అధికారులు దానిని నిరాకరించినందుకు నిరసనగా కార్మికులు ఇలా నిరాకరించారు.

కొంకుదురులో పంచదారకు కటకట

కొంకుదురు, జూలై 10

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా కొంకుదురు గ్రామములో ప్రజలు పంచదారకు చాల ఇబ్బంది పడుతున్నారు. సీలింగ్‌రేటు పంచదార ఏ ఒక్క దుకాణదారునికీ రావడం లేదని మునసబు చీటీలు వ్రాసి ఆ పంచదారను ప్రజలకు పంచకుండా, ఈవిధంగా జరుగుటవలన ఆపంచదార ఏకొద్దిమందో ధనికులకు మాత్రమే దొరుకుచున్నది. సామాన్య ప్రజలకు దొరకటలేదు బజారులో కొంటామన్నా కి 1 కి రు 4 అమ్ముచున్నారు. ఈ గ్రామమున నిబంధనలకు భూకామందులకు వారి ఇంటిలో ఎంతమంది వుంటే అన్ని పేర్ల మీద అన్ని కిలోగ్రాముల పంచదార చీట్లు వ్రాస్తున్నారు. సామాన్య ప్రజలు అడిగితే నీకు పంచదార ఎందుకూ? నీకు టీ అలవాటు వుందా? అని ప్రశ్నలవర్షం కురిపించి పదిమందిగల కుటుంబమునకు ఒక అరకిలో ఇచ్చి పొమ్మంటున్నారు.

కిరాణా వర్తకుల సంఘ వార్షికోత్సవం

గుంటూరు, జూలై 8

గుంటూరు కిరాణా వర్తకుల సంఘ ప్రథమ వార్షికోత్సవం నిన్న సాయంత్రము శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో శాసనసభ్యులు శ్రీ చెబ్రోలు హనుమయ్యగారి అధ్యక్షతన జరిగినది.

తెనాలి గ్రెయిన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ [illegible] గారు ప్రసంగిస్తూ, ప్రభుత్వ పన్నుల విధానాన్ని, ముఖ్యంగా, అమ్మకం పన్ను చట్టం, ఆహార వస్తువుల కల్తీ నిరోధక చట్టం మొదలైన వాటి అమలులో జరుగుతున్న అవకతవకలనీ, చట్టాలలో నున్న ప్రధాన లోపాలనీ నిశితంగా విమర్శించారు. ఆహార వస్తువులలో కల్తీని నిరోధించదలుచుకున్న ప్రభుత్వం డాల్డాకు రంగు వేయడానికి ఎందుకు సమ్మతించడంలేదని ప్రశ్నించారు.

ఉదయం సమావేశానంతరం కొత్త సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (వి.మి)

వ్యవసాయాదాయపన్ను చట్టాన్ని సవరించడానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ సవరణ వివరాలను గెజెట్‌లో ప్రకటించింది.

పెదమాచవరంలో

పెదమాచవరం, జూలై 10

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా పెదమాచవరంలో జబ్బునపడ్డ పిల్లల కొరకుకూడ పంచదార దొరకడంలేదు. వర్తకులు ఒకరిద్దరికి యిచ్చి తర్వాత స్టాకు లేదంటున్నారు. కిలోగ్రాం 1కి రు 2-30, 2-40 వరకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారు.

జాతీయ సమైక్యతా వినోద యాత్ర ప్రభావం అనే విషయంపై జరిగే గోష్ఠిని మద్రాస్ గవర్నర్ విష్ణురాం మేధి నేడు ప్రారంభించారు.

నెర్వొటాల్

నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.
8ఔ సీసా రు5-75, పోస్టేజి రు1-75
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-2

నారసింహలేహ్యం

బంగారు చేరినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువను పోగొట్టి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును. 20తు. డబ్బీ రు. 3-8-0

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం పోగొట్టి చక్కగా విరేచనమగును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు 1-4-0, పోస్టేజి రు. 1-1-0. మా బ్రాంచీలన్నిటిలోను, క్యాటలాగు, క్యాలెండరు ఉచితం.
పి. సి. పి. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెదకూరపాడు, నెల్లూరు జిల్లా.



GUMRAH
RELEASE
SRI DURGA FILM DISTRIBUTORS
VIJAYAWADA 3



జూలై 19 విడుదల

"పరిస్థితులు మారినప్పుడు మనుష్యులు మారలేకపోయినా, మనుష్యులు మారినప్పుడు పరిస్థితులు మారకపోయినా మంచివనుకున్న అనుబంధాలు గూడ బంధాలే ఔతాయి"

వాసవి ఫిలిమ్స్
అనుబంధాలు
దర్శకత్వం: రామకృష్ణ నిర్మాత: కె. వెంకటేశ్వరరావు
శ్రీ ఫిలిమ్స్

వెండితెర నవల వెల: 0-75 న. పై పోస్టేజి 0-15 న పై మధు బుక్స్ విజయవాడ 2

సంపాదకవర్గం కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చుయంత్రము, విజయవాడ-4.